




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 30 అక్టోబర్ 2025

## వర్షాలకు వరదనీట మునిగిన రోడ్లను

# దాటే ప్రయత్నం చేయవద్దు..



-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-వరద, వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

-అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్ లో 1077, 9063211298 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

-కొణిజర్ల మండలం తుమ్మలపల్లి ప్రధాన రహదారి వద్ద పగిడేరు వాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం, సూర్య బ్యూరో అక్టోబర్ -29:** జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తు వరదనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలకు కొణిజర్ల మండలం పడిగేరు వాగు తుమ్మలపల్లి రహదారిలో ఉధృతితో ప్రవహిస్తున్న వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలు, ప్రజలు బ్రిడ్జ్ దాటకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రోడ్డు ఇరువైపులా బారికేట్ లు, ట్రాక్టర్ లను అడ్డుపెట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సంసిద్ధతతో, స్థానికంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ వరద అంచనా వేస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సహాయానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్లు టోల్ ఫ్రీ నెంబర్ 1077, వాట్సాప్ సెల్ నెంబర్ 9063211298 లను వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్

2లో

### మొంథా తుఫాన్ ప్రభావం పట్ల

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

-పంట నష్టం పై వ్యవసాయ శాఖ అధికారులు నివేదికలు సిద్ధం చేయాలి

- ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ల తో మాట్లాడిన మంత్రి తుమ్మల

**ఖమ్మం (సూర్య బ్యూరో):** మొంథా తుఫాన్ ప్రభావంతో ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఇవాళ రేపు భారీ వర్షాలు కురుస్తాయని రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2లో...





4లో...


-అధిక వర్షాలకు దెబ్బతిన్న తెల్లబంగారం.

-పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం....

-రైతు కష్టం.. పంట నష్టం. ఆందోళనలో అన్నదాతలు




## తుఫాన్‌తో కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు



6లో



### తీగలబంజర వద్ద పగిడేరు వాగు వరద ప్రవాహన్ని

## పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



6లో



## వర్షాలకు వరదనీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దు..





**మొదటిపేజీ తరువాయి**

సూచించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున చెరువులు, వాగులు ఆలుగులు పారే అవకాశం ఉందని, ప్రజలు స్వీయ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రోడ్డు పైకి ప్రజలు అనవసరంగా రావద్దని అన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి వనరులు తెగిపోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉదృతంగా ప్రవహించే వాగులు చెరువుల సమీపంలోని రోడ్లు, వంతెనలపై రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని, దీనికి సంబంధించి తహసీల్దార్లు, ఎంపిడిఓలు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎట్టి పరిస్థితులను సైతం తట్టుకునేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఖమ్మం అర్డీవో నరసింహారావు, కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## . మొంథా తుఫాన్ ప్రభావం పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**మొదటిపేజీ తరువాయి**

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పత్తి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని చేలల్లో ఉన్న పత్తి రైతులు సేకరించే దశలో ,తుఫాన్ ప్రభావంతో చేతికి అందే దశలో పత్తి తడిచి నష్టం వాటిల్లిందని మంత్రి తుమ్మల ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లలో ఉన్న పత్తిని తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచన చేశారు. వరి కోతలు వాయిదా వేసుకోవాలని తెలిపారు.....ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తుఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి వరి ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు సిద్ధం చేయాలనీ ఆదేశాలు జారీ చేశారు.....సీసీఐ కేంద్రాల్లో మార్కెట్ యార్డ్స్ లో ఉన్న పత్తి తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్కెటింగ్ అధికారులను మంత్రి తుమ్మల అప్రమత్తం చేశారు.....ఖమ్మం నగరంలో లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు నిలవకుండా మున్సిపల్ సిబ్బంది అలర్ట్ గా ఉండాలని మున్సిపల్ కమీషనర్ కు దిశా నిర్దేశం చేశారు మంత్రి తుమ్మల.....రైతులు వ్యవసాయ కూలీలు వాగులు వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పశువులు కాపరులు అప్రమత్తంగా ఉండాలని దెబ్బతిన్న కల్వర్టు లు, వాగులు పొంగుతున్న లో లెవెల్ కాజ్ వే ల వద్ద స్థానిక పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల తెలిపారు.....వర్షాలు తగ్గాక పూర్తి స్థాయిలో పంట నష్టం వివరాలు అందాక ప్రభుత్వం రైతులని ఆదుకుంటుందని మంత్రి తుమ్మల వెల్లడించారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగకు సన్మానం

## ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




మాదిగ సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ అవార్డును అందజేసింది. మూడు దశాబ్దాల పాటు మాదిగ సామాజిక వర్గ ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగించి రిజర్వేషన్లను దక్కించుకున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుకు మందకృష్ణ మాదిగకు అందజేసిన విషయం విదితమే... కాగా మందకృష్ణ మాదిగ బుధవారం ఖమ్మం పర్యటనకు వచ్చారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో జర్నలిస్టులు ఘనంగా మందకృష్ణ మాదిగను శాలువా కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానం చేశారు. పద్మశ్రీ అవార్డు అందుకున్న అనంతరం ఖమ్మం ప్రెస్ క్లబ్ కు విచ్చేసిన సందర్భంగా మందకృష్ణ మాదిగను ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి,జర్నలిస్టు యూనియన్ ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, చెరుకుపల్లి శ్రీనివాస్, సాయి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, పానకాలరావు, పెంటి వెంకటేశ్వర్లు, రామారావు, ఎస్ డి యాదగిరి, మంద వెంకటేశ్వర్లు, పూర్ణ, ఉపేందర్, సాయి, హుస్సేన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరు వెంకటాపురం గ్రామాల మధ్య రహదారిపై రాకపోకలను నిలిపిన ప్రభుత్వ అధికారులు

**-కల్లూరు టు పుల్లయ్య బంజరు ప్రధాన రహదారి పై నేలకొరిగిన వృక్షం**

**-చంద్రుపట్ల లో పాక్షికంగా కూలిన పెంకుటిల్లు, -పలు గ్రామాల రాకపోకలకు అంతరాయం**

**-జిడిపి పల్లి గ్రామంలో పాక్షికంగా దెబ్బతిన్న రెండు పెంకుటిల్లు**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 29 :**

మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో పలు గ్రామాల్లోని ప్రధాన



రహదారుల పై వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి ఇకపోతే మండలంలోని తాళ్లూరు టు వెంకటాపురం గ్రామాల మధ్యన గల ఊర చెరువు వాగు పొంగి ప్రవహిస్తుంది ప్రధాన రహదారి పైన గల చెప్తా పై నుంచి వరద నీరు భారీగా ప్రవహిం చడంతో ఆయా గ్రామాల రాకపోకులకు తీవ్ర అంతరాయం కలిగింది దీంతో మండల ఎంపీవో రాజారావుతో పాటుగా పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకొని రాకపోకలను ఇరు ప్రక్రియ ట్రాక్టర్ల సహాయంతో పూర్తిస్థాయిలో నిలిపివేశారు అదే విధంగా కల్లూరు టు పుల్లయ్య బంజరు ప్రధాన రహదారి పై బుధవారం తెల్లవారు జామునఈదురు గాలులతో ఓ వృక్షం నేల వాలడం తో పలు గ్రామాలకు రాకపోకులకు అంతరాయం కలిగింది అంతే కాకుండా రహదారి పై నేలకొరిగిన వృక్షాన్ని కల్లూరు మున్సిపాలిటీ మేనేజరు నందిశెట్టి నాగేశ్వరరావు సమక్షంలో ప్రత్యేకంగా డోజర్ యంత్రంతో అట్టి వృక్షాన్ని తొలగించారు ఇక మండలంలో చంద్రుపట్ల జిడిపి పల్లిలో రెండు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి ఇకపోతే కల్లూరు పెద్ద చెరువు అలుగు నీరు ప్రధాన రహదారి పై ప్రవహించడంతో కల్లూరు టు లక్ష్మీపురం గ్రామాలకు కూడా రాకపోకులకు అంతరాయం కలిగింది మండల స్థాయిలో ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ క్రింది స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రజలకు తుఫాను హెచ్చరికలు సమాచారం అందించారు.

# సన్న బియ్యం సరఫరా సజావుగా జరగాలి ...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి, -ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం లో ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపు లకు సన్న బియ్యం సరఫరా సజావుగా జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెంలో బుధవారం ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా సకాలంలో పూర్తి చేసేందుకు ఏర్పాటు చేసిన ఎం.ఎల్.ఎస్. పాయింట్ లను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, చింతకాని మండలాలకు సంబంధించి బియ్యం పంపిణీ కి స్థానిక నర్తకి థియేటర్ వద్ద ఉన్న ఎంఎల్ఏ పాయింట్ ను ముత్తగూడెం కు తరలించి, బుధవారం ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**– డి రవీంద్రన్, టి సాగర్, బొంతు రాంబాబు**




వైరా సూర్య ఆర్సిః

చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులు డి రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ లు అన్నారు. ఈరోజు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం లో వ్యవసాయ సీజన్, సీజన్ కు చెరుకు సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోతుంది. 2014 -15 ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో 1,25,000ఎకరాల విస్తీర్ణంలో సాగు కాగా 2025 ౼26 వ సీజన్లో కేవలం 50 వేల ఎకరాల లోపు మాత్రమే సాగు అవుతుంది. తెలంగాణ రాష్ట్రం లో మొత్తం సాగు విస్తీర్ణం 1కోటి 32 లక్షల ఎకరాల్లో చెరుకు 0.5 శాతం కూడా లేదు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం, వర్షాభావ పరిస్థితులు, కోతుల సమస్యతో సాగు ఖర్చులు పెరిగి, కూలీల కొరత నేపథ్యంలో చెరకు సాగు తగ్గింది కేంద్ర ప్రభుత్వం ప్రతి చెరుకు క్రషింగ్ సీజన్ కంటే ముందు ప్రకటించే ఎఫ్ఆర్పి లో మార్పులు చేసిన ఫలితం చెరకు సాగు నుంచి రైతులు దూరం అయ్యారు. గతంలో చెరుకు టన్ను కి 8.5 పంచదార రికవరీ పై ధర % నిర్ణయించగా మొదట 9.5 %కు నేడు 10.5% రికవరీ బేస్ పై ధర నిర్ణయం మూలంగా రైతులకు 8.5% పైన ఉన్న రికవరీ కి అదనంగా డబ్బులు చక్కర పరిశ్రమ చెల్లించాల్సి ఉండగా 10.5 కు పెంచడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షాభావ పరిస్థితుల్లో, తెగుళ్ళు వైరస్ లు కారణంగా రికవరీ తగ్గి రైతులు వచ్చే డబ్బు లో కోత పడింది. దేశవ్యాప్తంగా చెరకు దిగుబడులు తగ్గాయి. దేశీయ అవసరాలు 29 మిలియన్ టన్నులు పంచదార ఉంటే ఈ సీజన్లో 27 మిలియన్ టన్నులు దిగుబడి వస్తుంది అనే అంచనా ఉంది.ప్రపంచం లో చెరకు సాగు లో, పంచదార ఉత్పత్తి లో భారతదేశం రెండవ స్థానంలో ఉండి మన దేశ అవసరాలకు విదేశీ దిగుమతులు పై ఆధారపడే పరిస్థితి నెలకొంది తెలంగాణ రాష్ట్రం లో 12 చెక్కెర పరిశ్రమలు ఉండగా కేవలం 7 మాత్రం ఈ సీజన్లో క్రషింగ్ కి అవకాశం ఉంది, ఇవి కూడా గతం లో 3,4 లక్షల టన్నుల సామర్థ్యం తో పని చేస్తే నేడు ,25 నుంచి 50 వేల టన్నుల అవకాశం ఉంది సాగు విస్తీర్ణం తగ్గదల వలన వీటి భవిష్యత్తు కూడా ప్రమాదం లో ఉంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్దరణ ప్రయత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదు చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ...రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా చెరుకు సాగు ఆశించిన స్థాయిలో ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలి. చెరకు టన్ను ధర రూ 5000 నిర్ణయం చేయాలి రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్ను కు రూ 1000 బోనస్ చెల్లించాలి అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు రైతులకు అందించాలి యాంత్రీకరణ ప్రోత్సాహం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలి డ్రిప్ ఇరిగేషన్ కు బిందు సేద్యం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలి.చెరుకు ఉప ఉత్పత్తిలో నుంచి రైతులకు వాటా ఇవ్వాలి వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నర్సింహ్మా రావు, తోటకూర రాజు, ఎనమద్ది రామకృష్ణ నెల్లూరు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఎనమద్ది లెనిన్ సంగన్నలి తదితరులు పాల్గొన్నారు.

# ‘మొంథా’ ఎఫెక్ట్..! రైతులు అతలాకుతలం

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:



మొంథా తుఫాన్ ప్రభావం వలన పాలేరు నియోజకవర్గంలో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం పడుతుంది. దీంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రధాన పంటలైన వరి, పత్తి, మొక్కజొన్న, మిరప పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పాలి. ఆరుగాలం శ్రమించి పంట చేతికొచ్చే సమయానికి వర్షం కారణంగా నీట మునగడంతో రైతులు గోస అంత ఇంత కాదని చెప్పాలి. ఈసారి తుఫాన్ చాలా వేగంగా వహించి, రైతులను పెద్ద మొత్తంలో ఊబిలోకి నెట్టింది. బుధవారం నుంచి సాంత్వన లేని భారీ తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసి జనం జీవితాలను దెబ్బతీస్తూ పల్లె ప్రాంతాల్లో విస్తృతంగా పంట పొలాలను నాశనం చేసింది. ముఖ్యంగా కూసుమంచి, ఖమ్మం రూరల్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం మండలాల్లో వరి, పత్తి, మిరప పంటలు గాలి తుఫానుతో పాటు వర్షం ముప్పుతో కింద పడిపోవడం వలన రైతులకు పెద్ద ఆర్థిక నష్టం కలిగింది. పాలేరు నియోజకవర్గంలోని ఖరీఫ్లో వరి 75884 ఎకరాల్లో, పత్తి 50 వేల ఎకరాల్లో సాగు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. పైన తెలిపిన వివరాల ప్రకారం ప్రస్తుతం పడిన వర్షానికి 80 శాతం వరకు పంటలు దెబ్బతిన్నట్లు రైతులు చెబుతున్నారు. దీనిపై పూర్తి స్థాయి నివేదికలు రెండు రోజుల్లో తయారు చేసి జిల్లా అధికారులకు పంపుతామని ఏడీఏ సతీష్ ‘ సూర్య’కు తెలిపారు.

**అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

భారీ వర్షాల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మొంథా తుఫాను తీరం దాటిన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని తెలిపారు. దీంతో బుధవారం ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి పొంగులేటి ఫోన్లో మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. పాలేరు నియోజకవర్గంలో పంట నష్టాలను వ్యవసాయాధికారులు అంచనా వేయాలని ఆయన సూచించారు.

**మొంథా తుఫాన్తో రైతు కంట కన్నీరు.. ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు**

**అరుగాలంశ్రమించిన పంట చేతికి రాకుండా పోయింది– యాస సత్యనారాయణరెడ్డి(రాజుపేట, కూసుమంచి)**

అరుగాలం శ్రమించి సాగు చేసిన వరి పంట అకాల వర్షానికి నీట మునిగింది. నాకు ఉన్న పొలంతో పాటు కొంత కౌలుకు కూడా తీసుకుని వ్యవసాయం చేస్తున్న వర్షం రాకతో మాకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం నష్టం అంచనా వేసి అదుకోవాలి.

**వానకు నేలకొరిగిన వరి పంట..**

**30 ఎకరాలు నీట మునిగింది– అర్.భార్గవ్ రెడ్డి(కౌలు రైతు, ఆరెంపుల)**

నాకు ఉన్న కొద్ది పొలంతో పాటు 30 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేశాను. మరో వారం రోజులైతే పంట చేతికొచ్చేది. తుపాను ప్రభావంతో కురిసిన అకాల వర్షానికి నా పొలం మొత్తం నీట మునిగింది. ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి!

**– జడ్పీ సీఈవో దీక్షారైనా**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.





జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తుపాను ప్రభావంతో బుధ వారం తెల్లవారుజాము నుంచి కురిసిన కుండపోత వర్షానికి కామేపల్లి మండలంలో పాత లింగాల చేరువు. బండిపాడు బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాగు నీటితో నిండి పరవళ్లు తొక్కడంతో ఖమ్మం జిల్లా కొత్త లింగాల – మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ ప్రధాన రహదారిలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మండలంలోని చెరువుల కుంటలు అలుగులు పడినప్రవహిస్తున్నాయి. వరదపరిస్థితిని ఖమ్మం జెడ్పీ సీఈవో దీక్ష రైనా. కారేపల్లి సర్కిల్ సిఐ లూనావత్ సాగర్. కామేపల్లి తహసిల్దార్ సిహెచ్ సుధాకర్. ఎంపీడీవో రవీందర్. రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయ భాస్కర్. పంచాయతీ కార్యదర్శి ఎం డి ఫజల్. తదితరులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# మొంథా తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు తక్షణం ఆదుకోవాలి

**– సిపిఐ(ఎం) నేత భూక్యా వీరభద్రం డిమాండ్**

వైరా సూర్య ఆర్సిః



వైరా నియోజకవర్గ వ్యాప్తంగా మొంథా తుఫానుతో వర్షం, ఈదురుగాలుల కారణంగా చేతికొచ్చిన పంటలు వరి, పత్తి, మొక్కజొన్న, మిరప వంటి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. భారీ నష్టం ఎదుర్కొన్న రైతులు ఆర్థికంగా దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. “రైతులు పెట్టుబడులు పెట్టి ఎంతో కష్టపడి చేతికి వచ్చిన పంటలు నేటి పాలు అయ్యాయి. ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలి” అని అన్నారు.తుఫానుతో పంటలు దెబ్బతిన్న బాధలో ఉన్న రైతాంగానికి మనోధైర్యం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆయన గుర్తు చేశారు.రైతుల కష్టార్జితం పంటలు తుడిచిపెట్టుకుపోయిన ఈ పరిస్థితిలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వ్యవసాయ నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు సరైన నష్టపరిహారం ప్రకటించాలి, అని ఆయన డిమాండ్ చేశారు.రైతుల పట్ల ప్రభుత్వం కనీసం సానుభూతి చూపి వెంటనే సహాయ చర్యలు ప్రారంభించి. నష్టపోయిన పంటల వివరాలను గ్రామస్థాయిలో సర్వే చేసి తక్షణ ఉపశమన చర్యలు చేపట్టాలి” అని ఆయన పేర్కొన్నారు.రైతుల కష్టాన్ని గుర్తించి పంట నష్టాన్ని ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తాం అని ఆయన తెలిపారు .

# వర్ధంతి సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్లో అన్నదానం

మధిర, సూర్య మేజర్ న్యూస్:



నంద్యాల జిల్లా డోన్ వాస్తవ్యులు కీర్తిశేషులు కనకరాజు ( టీచర్ ) ఐద వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి సుజాత, కుమారులు బంటి, బన్నీ ల సహకారంతో ఆదరణ సేవా ఫౌండేషన్ లో వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి అన్నదాన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి సుజాత, బంటి, బన్నీ లకి ప్రత్యేక ధన్యవాదాలు క్రీ. శే. కనకరాజు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.

సూర్య
www.suryaa.com
గురువారం 30 అక్టోబర్ 2025

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

-విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ పై దాడి దుర్మార్గపుచర్య

-సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం

-దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ

-విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ పాల్గొన్నారు.

# పత్తి రైతును చిత్తు చేసిన "మొంథా" తుఫాన్

-అధిక వర్షాలకు దెబ్బతిన్న తెల్లబంగారం.

-పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం....

-రైతు కష్టం.. పంట నష్టం. ఆందోళనలో అన్నదాతలు






**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

పత్తి రైతును చిత్తు చేసిన "మొంథా" తుఫాన్ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు అన్నదాత ఆగమవుతున్నాడు. ఆరంభంలో ఆశలు రేపిన తెల్లబంగారం ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రైతులను తెల్లబోయేలా చేసింది. ఏపుగా ఎదిగి ఊపుమీద ఉన్న పత్తి పంట అతివృష్టితో కురిసిన వర్షానికి పూర్తిగా దెబ్బతిన్నది. వర్షపు నీటికి పత్తికాయలు రాలిపోవడమే కాకుండా పత్తిమొక్కలు కూడా నిలుపునా మురిగిపోయాయి. ప్రస్తుతం పత్తికాయలు పగిలి కళకళలాడాల్సిన పత్తి తిరుమలయపాలెం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో నీటమునిగి అపార నష్టాన్ని కలిగించింది. పంటను రక్షించుకునేందుకు ఆరంభం నుంచి అష్ట, కష్టాలు పడ్డామని, ఆపై పురుగుల బాధతో తీవ్ర నష్టాల పాలయ్యామని రైతులు వాపోతున్నారు. ఇలాంటి అతివృష్టి పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియని స్థితిలో రైతులు దిక్కులు చూస్తున్నారు. విత్తనాలు విత్తిన నాటి నుంచి పూత, కాత వరకు మురిపించింది. కాయలు గట్టిపడే సమయంలో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలతో పత్తి పంటకు నష్టం జరిగింది. అంతా బాగుందనుకున్న సమయంలో వర్షాభావం తీవ్ర దెబ్బ తీసింది. ఆశించిన దానిలో సగం కూడా దిగుబడులు రాని పరిస్థితులు ఏర్పడ్డాయి. మొంథా తుఫాన్ ప్రభావంతో రానున్న నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికలతో పత్తి రైతులు మరింతగా ఆందోళన చెందుతున్నారు.

# లంకాసాగర్ వరద పరిస్థితి పై ఆరా

- పరిశీలించిన సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్.

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ బుధవారం పెనుబల్లి మండలంలో పర్యటించారు. ముంథా తుఫాన్ నేపథ్యంలో పెనుబల్లి మండలంలో ఒక్కసారిగా వాతావరణం పరిస్థితి మారి ఒక మోస్తరు వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ మండలంలో పర్యటించి లంక సాగర్ ప్రాజెక్టు ని సందర్శించి పరిశీలించారు.



ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోని వరద పరిస్థితులను ఐబి అధికారం అడిగి తెలుసుకున్నారు. నీటి నిల్వ స్థాయిలు ప్రవాహా నియంత్రణ వ్యవస్థలు భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను పరిశీలించారు. వాటిపై అధికారులతో చర్చించారు.

# మానవత్వం మూర్తిభవించిన వేళ

– కాకినాడ– షిరిడి ఎక్స్ప్రెస్ రైలు ప్రయాణికులకు బిస్కెట్లు అందించిన మధిర ప్రధాన ప్రెస్ క్లబ్





**మధిర, మధిర సూర్య మేజర్ న్యూస్ :**

తుఫాన్ కారణంగా మధిర పట్టణంలోని రైల్వే స్టేషన్లో కాకినాడ పోర్ట్ నుండి సాయి నగర్ షిరిడి వెళ్లే శిరిడి ఎక్స్ప్రెస్ రెండు గంటలపాటు నిలిచిపోవడంతో అందులో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారు. విషయం తెలుసుకున్న మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ సభ్యులు రైల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులందరికీ బిస్కెట్ ప్యాకెట్లు, వాటర్ ప్యాకెట్లను అందజేసి మానవత్వం చాటుకున్నారు. వారి ఆకలి తీర్చినందుకు రైల్ ప్రయాణికులు మధిర ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు మిరియాల శ్రీనివాసరావు, ప్రెస్ అధ్యక్షులు పాగి బాలస్వామి, ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు, సహాయ కార్యదర్శులు దుబాసి రాజేష్, ప్రచార కార్యదర్శి వేముల నవీన్ కుమార్, దోసపాటి విజయ్,ఏబీఎన్ గణేష్, రైల్వే హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల రెడ్డి,సిసిఎస్ సత్యనారాయణ, కమర్షియల్ ఇన్స్పెక్టర్ రమేష్ ,సురేష్, కృష్ణ, సంజీవిని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కోన జగదీష్ స్థానిక ఆర్యవైశ్య బాధ్యులు సతీష్ ఆర్యవైశ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా మొంథా తుఫాను ప్రభావం



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- గత రెండు రోజులుగా మొంథా తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండల వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సోమవారం రాత్రి నుండి బుధవారం మధ్యాహ్నం వరకు మండలంలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు ఎవరు కూడా బయటకు రావడానికి భయపడుతున్నారు.మండలంలో అన్ని రకాల పంట పొలాలు నీట మునిగాయి. వరి,ప్రత్తి, మొక్కజొన్న,మిర్చి పంటలు మండల వ్యాప్తంగా గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్నాయి. తుఫాను కారణంగా ఈ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉన్న కొద్దిపాటి పంట కూడా నీట మునిగిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.అదేవిధంగా ఇప్పటివరకు ఆశాజనకం గా ఉన్న వరి పంట కూడా వర్షాలకు నీటితో నుండి మునిగిపోయింది.తుఫాను మండలంలో రైతులను కోలుకోలేని దెబ్బతీసిందని రైతులు వాపోతున్నారు. తీవ్ర తుఫాను ప్రభావానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.మండలం లో అతిపెద్ద నీటి వనరు అయిన కట్టలేరు నది నిండుకుండలా ప్రవ హిస్తుంది.రెవెన్యూ సిబ్బంది బుధవారం గ్రామాల్లో పర్యటించి వర్ష పరిస్థితులను పరిశీలించారు.

# శ్రీరామ్ లైఫ్ ప్రతిభ పురస్కారం అందుకున్న మోడల్ స్కూల్ విద్యార్థిని



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..... మోడల్ స్కూల్ విద్యార్థిని కి శ్రీరామ్ లైఫ్ ప్రతిభా పురిస్కారం లభించింది. హైదరాబాద్ హైటెక్ సిటీలో శ్రీరామ్ లైఫ్ ప్రతిభ పురస్కారాలు 2025 కార్యక్రమంలో పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ కి చెందిన శీలం జయశ్రీ 579 / 600 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచి ప్రతిభ పురస్కారాన్ని అందుకుంది. ప్రతిభా పురస్కార సర్టిఫికెట్ మెమొంటో 30 వేల రూపాయల నగదు బహుమతిని జయశ్రీ అందుకుంది. ఈ సందర్భంగా అత్యుత్త అత్యుత్తమ ప్రతిభా కనపరిచిన జయశ్రీ ని పాఠశాల ప్రిన్సిపల్ టీబి రూపస్, అధ్యాపక బృందం అభినందించారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహశీల్దార్ మన్నే ఉషా శారద.**



ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :- మండలంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న గత వర్షాలు నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ మన్నె. ఉషా శారద సూచించారు. మండలంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని మన ప్రక్కనే ఉన్న కృష్ణా జిల్లాలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందువలన ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈరోజు,రేపు కూడా మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు ఉంటాయని భారీ వర్షాలకు వాగులు, కాలువలు ఉధృతంగా వ్యవస్థాయని ఎవరూ కూడా చేపల వేటకు వెళ్ళద్దని తెలిపారు. కరెంటు తీగలకు దూరంగా ఉండాలని,ఇళ్ల నుండి బయటకు రావద్దని ఏదైనా అత్యవసర పరిస్థితిలలో రెవెన్యూ సిబ్బందికి, గ్రామాల్లో ఉన్న జిపిఓలకు, పంచాయతీ కార్యదర్శులకు,పోలీస్ సిబ్బందికి సమస్యలు తెలపాలన్నారు.

# ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది..

**- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : తుఫాన్ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితులు, సమస్యలు ఉంటే వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు కాల్ చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా ఖమ్మం జిల్లాలో అక్టోబర్ 29, 30 తేదీలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, వరద సహాయక చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఏదైనా ప్రమాదాల్లో చిక్కుకుంటే వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేయాలని అన్నారు.వరదలు, భారీ వర్షాలకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న వెంటనే కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ ఫోన్ నెంబర్ 9063211298 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరదతో మున్నేరు వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

**మున్నేరు పరిసరాల పరిశీలన..**

మొంథా తుఫాను ప్రభావంతో మున్నేరు నదీ పరీవాహక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తల కోసం బుధవారం ఖమ్మం నగరంలోని కాల్వఒడ్డు, మున్నేరు ఘాట్, గణేష్ నిమజ్జన ఘాట్, బొక్కలగడ్డ, ఖమ్మం రూరల్ మండలంలోని జలగంనగర్, కేబీఆర్ నగర్, గ్రీన్ కాకతీయనగర్ తదితర ప్రాంతాలలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి పర్యటించారు. మున్నేరు బ్రిడ్జి వద్ద వరద ప్రవాహాన్ని, నీటిమట్టం స్థాయిని కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్నేరు పరిసర ప్రాంతాలు బొక్కలగడ్డలో స్థానిక ప్రజలతో కలెక్టర్ ముచ్చటిస్తూ, భారీ వర్షాలతో ఎగువ జిల్లాల నుండి మున్నేరు వరద పెరుగుతున్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని, అధికారులకు సహకరించాలని, వరద ఎప్పటికప్పుడు గమనించుకోవాలని సూచించారు. మున్నేరు వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

**అప్రమత్తంగా ఉండాలి..**

మొంథా తుఫాను ప్రభావంతో ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తుండటంతో మున్నేరుకి వరద ముప్పు పెరుగుతుందని, ప్రస్తుతం ఖమ్మం వద్ద మున్నేరు 17 అడుగుల మేర ప్రవహిస్తోందని మరో రెండు అడుగులు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అధికార యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉన్నామని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ప్రజలు అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కోరారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో పూర్తి సంసిద్ధతతో స్థానికంగా ఉంటూ మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్, పోలీస్ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.వరద పెరిగే అవకాశం ఉన్నందున మున్నేరు నది, బ్రిడ్జి ల పైకి ప్రజలు అనవసరంగా రావద్దని, ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, మున్సిపల్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# అధైర్య పడవద్దు అండగా ఉంటాం

**-సిపిఐ నాయకులు దండి రంగారావు**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : అధైర్య పడవద్దని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అండగా ఉంటామని ఆ పార్టీ నేత దండి రంగారావు అన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీలోని శ్రీరామ్ నగర్ కాలనీని సందర్శించారు. ఈదుల చెరువు అలుగు కాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిస్థితిని పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేశారు. అధైర్య పడవద్దని సిపిఐ పార్టీ అండగా ఉంటుందని ఆయా కాలనీవాసులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నేత దండి రంగారావు మాట్లాడుతూ...ఏదులాపురం ఈదుల చెరువు కబ్జాకు గురి కావడంతో ఈ కాలనీలు మనకు గురవుతున్నాయని అన్నారు. గతంలో వచ్చిన వరదల సమయంలోనూ కాలనీవాసులకు సిపిఐ తరపున తోడ్పాటుగా నిలిచినట్లు వివరించారు. అలాగే అధికారులకు ఈ సమస్యను పరిష్కరించాలని వినతి పత్రాలు అందించినట్లు గుర్తు చేశారు. అధికారులు తక్షణమే పరిశీలించి ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మృతి చెందిన వృద్ధురాలి కుటుంబాన్ని పరామర్శించిన అధైర్య పడవద్దు..

**- వైరా మాజీ ఎమ్మెల్యే లవుద్యా రాములు నాయక్**





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి కారేపల్లి అక్టోబర్ 29) మండలంలోని ఉసిరికాయలపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ మూడు జ్యోతి అత్త మృతి పట్ల వైరా మాజీ ఎమ్మెల్యే లవుడియా రాముల నాయక్ బుధవారం కుటుంబాన్ని పరామర్శించారు. దుఃఖసమయంలో కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మరణించిన వృద్ధురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ రావుల్రశ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ పాండే నాయక్ , పెద్ద పోయిన ఉమా శంకర్, భాగం రూప నాగేశ్వరరావు,మాజీ సర్పంచులు మాలోత్ కిషోర్ నాయక్,బానోత్ బన్సీలాల్, బానోత్ పద్మా రాందాస్, పద్మా మోహన్, సొసైటీ డైరెక్టర్ మర్సు గట్ల రోశయ్య, మండల నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ నరేష్ నాయక్,భూక్యా మోతిలాల్,హనుమంతు, భూక్యా ప్రసాద్, జల సాంబ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ లక్ష్మీ సాయి దీపిక పెండ్లి వేడుక

## - నూతన వధూవరులను ఆశీర్వదించిన :-ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**వైరా సూర్య ఆర్సి ః**



వైరా మిట్టపల్లి సిల్క్స్ అధినేత లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మిట్టపల్లి శ్రీనివాసరావు మంజుల దంపతుల కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి లక్ష్మీ సాయి దీపిక పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా సన్నాయి మేళ తాళాలతో వైరాలోని కమ్మవారి కళ్యాణ మండపంలో బుధవారం జరిగింది. స్వస్థ శ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వాస నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ అష్టమి బుధవారం ఉదయం గం11.3 నిమిషాలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త ధనుర్ లగ్న సుముహూర్తమున ఖమ్మం జిల్లా మధిర వాస్తవ్యులు శ్రీ వేములపల్లి విశ్వనాథం సుజాత దంపతుల కుమారుడు వెంకట సత్య కృష్ణ నాగాంజనేయ మణికంఠ సాయిరాంతో అత్యంత వైభవంగా కన్నుల పండుగగా బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు రాజకీయ ప్రముఖుల మధ్య ఘనంగా వివాహం జరిగింది. సరిగ్గా గం.11.3 నిమిషాలకు వేద పండితుల మంత్రోచ్ఛరణతో జిలకర బెల్లం పెట్టారు అనంతరం బంధువులు సకుటుంబ సపరివారంగా సతి సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సొసైటీ అధ్యక్షులు బి.రాజశేఖర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ వనమా విశ్వేశ్వరరావు మిట్టపల్లి సత్యంబాబు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ డాక్టర్ కాపమురళీకృష్ణ ఉండ్రు శ్యాంబాబు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మిట్టపల్లి నాగిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పొదిలి హరినాథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు రాష్ట్ర పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి నూతి సత్యనారాయణ గ్రంధి ప్రవీణ్ కుమార్ అనుమోలు భాస్కరరావు మిట్టపల్లి రాఘవరావు పెనుగొండ ఉపేందర్ రావు రాయపూడి వెంకటేష్ రజిని నూకల ప్రసాదరావు అన్నపూర్ణ దంపతులు గజ్జల కృష్ణమూర్తి మణి దంపతులు మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు రంగా సత్యనారాయణ వాసవి దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు మిట్టపల్లి జగన్ మహాలక్ష్మి దంపతులు డాక్టర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ పెంట్యాల భాస్కరరావు వనమా మల్లికార్జునరావు కట్టా కృష్ణార్జునరావ్ చింతలపూడి వెంకటేశ్వరావు చెరుకూరి శ్రీనివాసరావు చెరుకూరి చలపతి షేక్ లాల్ మొహ్మద్ బంధువులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు స్నేహితులు వేములపల్లి మిట్టపల్లి వారి కుటుంబ సభ్యులు తదితరులు నూతన దంపతులను ఆశీర్వదించారు.

# భారీ వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మొంథా తుఫాన్ తీవ్రస్థాయిలో ఉంటుందనే వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉండాలి.,- ఎమ్మెల్యే మట్ట...**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు తీవ్ర గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన నేపథ్యంలో ఎక్కడ ఎటువంటి ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రజలకు విద్యుత్, త్రాగునీరు, అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్లు,చెరువులు మరియు కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మత్తులు చేయాలని అలాగే శిథిలావస్థ ఇళ్ళు,భవనాలలో ఉన్నవారిని అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలి చూసించారు. అవసరం అయితే వారిని పునరావస్థ కేంద్రాలు తరలించి అక్కడ అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలు కూడా భారీ వర్షాల వలన అప్రమత్తంగా ఉండాలని అవసరం అయితే పోలీసులకు , అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అధికార యంత్రంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేసినారు.

---

# విద్యుత్ పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

## – విద్యుత్ శాఖ ఏఈ గడ్డం నరేందర్ రెడ్డి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులందరు అప్రమత్తంగా ఉండాలని. విద్యుత్ ప్రమాదాలతో అప్రమత్తతే రక్ష!అని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు . ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా. గాలివానకు విద్యుత్ స్తంభాలు విరిగిపడడం, విద్యుత్ వైర్లు తెగిపడడం, తీగలు కిందకు వాలిపోవడంతో విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పాటించాలనితిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి తెలుపుతున్నారు. రైతులు ఇప్పటికే వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వ్యవసాయ బావుల మోటార్లు, స్టార్టర్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలు పలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రమాదాల నుంచి రక్షించుకోవచ్చని తెలుపుతున్నారు.

**విద్యుత్ భద్రత కోసం పాటించవలసిన సూచనలు:**

వర్షాలు పడుతున్న సమయంలో, లేదా తడి ప్రదేశాల్లో తడిగా ఉన్న చేతులతో స్విచ్‌లు, మీటర్లు, ప్లగ్‌లు లేదా వైర్లు తాకకండి.ఎక్కడైనా తెగిపోయిన విద్యుత్ తీగలు కనిపించినప్పుడు వాటి దగ్గరికి వెళ్లకుండా, వెంటనే మీ సమీప లైన్‌మన్‌కి లేదా 1912 టోల్ ఫ్రీ నంబర్‌కి సమాచారం ఇవ్వండి.తక్కువ ఎత్తులో వెళ్లే విద్యుత్ తీగల కింద వాహనాలు నడపకండి, పశువులను తీసుకెళ్లకండి. పిల్లలను విద్యుత్ పరికరాల దగ్గర ఆడనీయకుండా దూరంగా ఉండేటట్లు చూడాలి . పొలాల్లో లేదా బోర్‌వెల్‌ల వద్ద పనిచేసే సమయంలో తడి నేలపై నిలబడి విద్యుత్ మోటార్ స్విచ్‌లు ఆన్/ఆఫ్ చేయకండి.విద్యుత్ పరికరాల్లో తడినీరు ఉంటె వాటిని వినియోగం నుండి తొలగించండి వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిలో మునిగిన విద్యుత్ పరికరాలను తాకకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తిరుమలాయపాలెం ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ గడ్డం నరేందర్ రెడ్డి తెలిపారు

# కేజీబీవీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్ట్‌కు దరఖాస్తు చేసుకోవాలి

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల కేంద్రం ఎర్రుపాలెంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్ట్ కు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేక అధికారి కే సరిత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు మాత్రమే తమ దరఖాస్తులను ఈనెల 30వ తారీకు సాయంత్రం ఐదు గంటల వరకు ఎర్రుపాలెంలోని కస్తూరిబా గాంధీ విద్యాదాలయంలో అందించాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు డిగ్రీతోపాటుగా బిపిఈడి అర్హత అనుభవం ఉన్నవారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి అన్నారు.పూర్తి వివరాలకు ఇన్చార్జి ఏ రేణుకా దేవి, 7731845147 నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

# తీగలబంజర వద్ద పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

## -నిమ్మవాగులో కొట్టుకుపోయిన వ్యాను



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు.బుధవారం కొణిజర్ల మండలంలోని లాలాపురం తీగలబంజారా గ్రామాల వద్ద గల పగిడేరు వాగు వరద ప్రవాహన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు.ప్రజలకు పలుసూచనలు చేసారు.అనంతరం అంజనాపురం వద్ద నిమ్మవాగులో డీసీఎం వ్యాన్ పడిపోవడంతో విషయాన్ని స్థానికులను అడిగితెలుసుకున్నారు.వ్యాను ఆచూకి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్థానిక పోలీసులను, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందలను అప్రమత్తం చేశారు.జిల్లాలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేశారు.ఎగువ ప్రాంతంలో అధిక వర్షాల మూలంగా మున్నేరు వరద ఉధృతి పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులను అప్రమత్తం చేశామని తెలిపారు.ప్రజలు కూడా అపప్రమత్తంగా ఉండాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# తుఫాన్‌తో కూలిన చెట్లు, విరిగిన స్తంభాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 29)మొంథా తుఫాన్‌తో గురువారం సింగరేణి మండలంలో ఎడతెరిపిలేని వర్షం కురిసింది.గాలితో కూడిన వర్షం రావటంతో చెట్లు విరిగటం,విద్యుత్ స్తంభాలు పడిపోవటం జరిగింది.పోలంపల్లిలో పెద్దచింత చెట్టు కూలి విద్యుత్ వైర్లపై పడిరది. దీంతో విద్యుత్ స్తంభాలు కూలిపోయాయి.గ్రామలో అంధకారం చోటుచేసుకుంది.మాదారం పెద్దచెరువుకు కుంట నుండి వచ్చే వరద నీరు రోడ్డుపై నుండి ప్రవహిస్తుండటంతో రహదారి గుంటలు పడటంతో పాటు పక్క ఉన్న పంట పోలాలు మేటవారాయి.

# రాజ్యాంగాన్ని గౌరవించనివారు దేశద్రోహులు

**-విశ్వాసాల ముసుగులో జస్టిస్ గవాయ్ దాడి దుర్మార్గపుచర్య**

**-సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి ఘటనను సుమోటోగా తీసుకోకపోవడం బాధాకరం**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**




దళితులు, న్యాయవ్యవస్థ, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న హైదరాబాదులో భారీ నిరసన ర్యాలీ విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భారతదేశంలో రాజ్యాంగాన్ని గౌరవించిన వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులుగా పరిగణింపబడతారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ... దళితులపై ఇప్పటికి వివక్ష, అంటరానితనం, దాడులు, హత్యలు, హత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిత్యం సామాన్య ప్రజల మీద ఎక్కడో ఓ దిక్కు జరుగుతూనే ఉన్నాయన్నారు. మీడియా ద్వారా చూస్తూనే ఉన్నామన్నారు. దేశ అత్యున్నత వ్యవస్థ సుప్రీంకోర్టు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ దళితుడైన గవాయ్ మీదనే సుప్రీంకోర్టులో బూటుతో దాడి జరిగిందని ఆరోపించారు. ఆ సంఘటన దేశం, ప్రపంచంలోనే ప్రజలు నివ్వెరపోయారన్నారు. సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ మీద దాడి జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికీ ఢిల్లీ పోలీసులు మౌనంగా ఉన్నారు. కేసులు పెట్టలేదు. న్యాయవ్యవస్థ సుమోటోగా కేసు తీసుకోలేదు. మానవ హక్కుల కమిషన్ స్పందించలేదు. అంటే ఈ దేశంలో దళితులకు ఇప్పటికీ రక్షణ లేదని స్పష్టంగా రుజువు అవుతుందన్నారు. దాడి చేసిన వ్యక్తి, ఆ వ్యక్తిని సమర్థించే శక్తులు సోషల్ మీడియా ద్వారా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అభిప్రాయాలను చెబుతూనే.. మేము మళ్ళీ మళ్ళీ దాడులు చేస్తామని చెబుతూనే ఉన్నారన్నారు. ధర్మం ముసుగులో, విశ్వాసాల ముసుగులో రాజ్యాంగాన్ని లెక్కచేయకుండా, చట్టాలకు విలువనివ్వకుండా దాడులు చేస్తామంటే వారు దేశ రాజ్యాంగాన్ని గౌరవించినట్లే చట్టాలకు విలువైనట్లే కదా అని భారత రాజ్యాంగాన్ని భారత పౌరులుగా మనమే అంగీకరించకపోతే, విలువనివ్వకపోతే ఇతర దేశస్థులు ఇస్తారా అంటూ.. మనం ఈ దేశభక్తులం ఎట్లా అవుతామని ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు, మన చట్టాలకు విలువనిచ్చేవారు దేశభక్తులు అవుతారన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించని వారు చట్టాలకు విలువనివ్వని వారు దేశద్రోహులవుతారని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించేవారు చీఫ్ జస్టిస్ గవాయిపై దాడి చేయరన్నారు. దళితుడు జస్టిస్ గవాయ్ స్థానంలో వేరే జస్టిస్ ఉంటే దాడి జరిగేనా అని ప్రశ్నించారు.? గతంలో జార?ండ్ రాష్ట్రంలో న్యాయవాది, న్యాయమూర్తి మధ్యన జరిగిన చిన్నపాటి వాగ్వివాదంపై న్యాయమూర్తిని అవమానించాడని ఐదుగురు జడ్జిల బృందం అర్ధగంటలో న్యాయవాదిపై కేసు నమోదు చేశారని గుర్తుచేశారు. అదేవిధంగా రౌడీషీటర్ రివాజ్ పై 40 కేసులు ఉన్నాయని, నిజాంబాద్ లో సంఘటన జరిగితే హైదరాబాద్ పోలీసు కస్టడీలో ఉన్న రివాజ్ ఎలా చనిపోతాడని మానవ హక్కుల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదు చేసిందని గుర్తు చేశారు. దీనిని బట్టి చూస్తే చీఫ్ జస్టిస్ దళితుడి మీద సుప్రీంకోర్టులో దాడి జరిగితే సుమోటోగా కేసు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ఈ దేశంలో ఇంకా దళితులకు జరగాల్సిన న్యాయం జరగట్లేదని, దళితులు ఏ స్థాయికి ఎదిగినా కూడా అవమానాలు దాడులు, హత్యలు, జరుగుతున్నాయన్నారు. వారికి న్యాయం జరగట్లేదని స్పష్టం అవుతుందన్నారు. అధికారాలు ఉన్న పోలీసులు, మానవ హక్కుల కమిషన్, రాజ్యాంగ సంస్థలన్నీ ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు..? దాడి చేసిన వారు స్వేచ్ఛగా ప్రెస్ మీట్లలో సోషల్ మీడియాలలో మాట్లాడుతూ.. మా విశ్వాసాల పరంగా దాడి చేశాం.. దానికి కట్టుబడి ఉన్నామని మాట్లాడుతున్నారని, ఎవరు విశ్వాసాలు వారి వ్యక్తిగతం. ఎవరి మతాలు వారు దేశంలో గౌరవించుకుంటున్నా.. రాజ్యాంగాన్ని మాత్రం అందరూ గౌరవించాల్సిందేనని స్పష్టంచేశారు. విశ్వాసాల ముసుగులో దాడులు, హత్యలు చేస్తే రాజ్యాంగం.. చట్టాలు ఎందుకని నిలదీశారు..? అందుకే దళితుడైన చీఫ్ జస్టిస్ గవాయిపై సుప్రీం కోర్టులో జరిగిన దాడిని, దళితులందరిపై జరిగిన దాడిగా పరిగణిస్తూ.. దళితుల ఆత్మగౌరాన్ని కాపాడుకోవడానికి, న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టడానికి, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి నవంబర్ 1న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేశంలో ఎక్కడా జరగని నిరసన ర్యాలీ హైదరాబాదులో జరుగుతుందని, కుల, మత, రాజకీయలతీతంగా ప్రతి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు చిలక నాగరాజు, గొల్లమందల ముత్తారావు, తోళ్ళ సురేష్, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కనకం జనార్ధన్, చింతిరాల నాగభూషణం, కొలికపోగు ప్రభు, సూరేపల్లి నాగేశ్వరరావు, తోళ్ళ వెంకన్న, పొట్టపింజర బాలస్వామి, పార్షపు ఇనుక, పగిడిపల్లి రవీందర్, మాదాసు వెంకన్న, లంజపల్లి భద్రం, పడిశాల నాగేశ్వరరావు, కుక్కల లక్ష్మయ్య, చిర్రా ఉపేందర్, స్వామి, చాగంటి నరసింహారావు, రాజు, నాగేశ్వర్రావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**-కస్తూరిబా గాంధీ విద్యాలయం(కేజీబీవీ)లో వ్యక్తిత్వ వికాసం కార్యక్రమం..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 29)విద్యార్థులు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను పెంపోదించుకోవాలని తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో పీ.శ్రీనివాసరావులు అన్నారు.బుధవారం కారేపల్లి కస్తూర్భాగాంధీ విద్యాలయంలో విద్యార్థులకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో ఇన్స్పైర్ అండ్ ఇగ్నిటీ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సమయం పాలన ఎంతో అవసరమన్నారు. సమయాన్ని సద్వినియోగం చేసుకోవటం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగ వచ్చున్నారు. మోటీవెటర్లు డీ.రంజీత్, డీ.సుధాకర్‌లు మాట్లాడుతూ పాజిటీవ్ థింకింగ్, టైం మేనేజ్‌మంట్, లక్ష్య నిర్ధేశం గురించి వివరించారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ జీ.ఝున్సీసౌజన్య, కాంగ్రెస్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఉపాధ్యాయులు జీ.అన్నపూర్ణ, బీ.రమ, బీ.వసంత, ఎండీ.షాహిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# నెలకి ఒరిగిన పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారులు

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలో కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.సతీష్ మండల వ్యవసాయ అధికారి జె.ఉమా నగేష్ తో పాటు ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు, ఆరెంపుల గ్రామాలలో వర్షాల కారణంగా నేలకొరిగిన వరి పొలాలను వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. సుమారు 130 ఎకరాలలో తుఫాను మరియు గాలుల వలన వరి నేలకొరిగినట్లుగా పేర్కొనడం జరిగినది. రైతులు తమ మడులలో ఉన్న అధిక నీటిని వెంటనే బయటకు పారదోలాలని సూచించడం జరిగింది. గింజ గట్టిపడే దశలో ఉన్న పంట అదేవిధంగా కోతకు దగ్గర ఉండి నేలకొరిగిన పనలు నందు గింజ మొలకెత్తకుండా ఉండడానికి 5% ఉప్పు ద్రావణం పిచికారి చేకున్నట్లయితే గింజలు మొలకెత్తకుండా నివారించుకోవాచ్చని రైతులకు సూచించడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారులు వి.వంశీ, ఎం.ఆదర్శ్, రైతులు పాల్గొన్నారు.



# నేడు జమిలి సంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర నేతలు రాక..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 29) తెలంగాణరాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ తల్లి మూడ్ జమిలి సంస్మరణ కార్యక్రమం గురువారం కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లిలో జరగనుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర తెలిపారు. ఈ సందర్బంగా జరిగే సంస్మరణ సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హాజరవుతున్నట్లు నరేంద్ర తెలిపారు.

# నీట మునిగిన వరి పంటను సందర్శించిన మండల వ్యవసాయ శాఖ అధికారిణి రామడుగు వాణి...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మొంథా తుఫాన్ ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు కూసుమంచి మండలంలోని పంటలు నీట మునిగిపోయాయి.ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలకి నేలమట్టం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు.మండల వ్యాప్తంగా వందల ఎకరాల్లో వరి,పత్తి,మిరప పంటలు తుఫాన్ తాకిడికి నీట మునిగి రైతులకి అపార నష్టాన్ని మిగిల్చాయి.మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి బుధవారం జుజ్జుల్ రావుపేట గ్రామంలో నీట మునిగిన వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీట మునిగిన పంటను కాపాడుకునేందుకు రైతులకి ఆమె తగు సూచనలు చేశారు.బాధిత రైతులు పంట నష్టం పై అంచనా వేసి తమని ఆదుకోవాలని వ్యవసాయాధికారిణి కి విన్నవించగా ఉన్నతాధికారులకి నష్టపోయిన పంట పై పూర్తి వివరాలతో నివేదికను అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ నవీన్,రైతులు బాదావత్ శ్రీనివాస్,బాదావత్ కపిల్,దాసరి గోపి,బాదావత్ సైదులు,బాదావత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

# మొంథా ముంచేసింది



-రఘునాథగూడెంలో కోతకు వచ్చి నీటి మునిగిన వరి పైరును చూపిస్తున్న బాధిత రైతు చల్లగొండ్ల వెంకటేశ్వరరావు
-కల్లూరు లో పక్వానికి వచ్చి నీటి మునిగిన వరి పైరును చూపిస్తున్న రైతు గురవయ్య



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 29 :**
మండలంలో రఘునాథ్ గూడెం కప్పల బంధం బత్తులపల్లి చెన్నూరు లింగాల తదితర గ్రామాల్లో సుమారుగా 1500 ఎకరాల్లో వరి పంట పక్వానికి వచ్చిన దశలో నేల వాలి నీట మునిగింది ఇదే తుఫాను ప్రభావం కొనసాగితే వరి సాగు చేసిన రైతులు నిండా మునిగే అవకాశం పూర్తి స్థాయిలో ఉంది మండలంలోని సాగర్ ఆయకట్టు కింద సుమారుగా 33,400 ఎకరాల్లో వరి సాగు చేశారు ఈ ప్రాంతంలో ఏ గ్రేడ్ రకం సన్నాలు వరి పంట వేశారు పక్వానికి వచ్చి కోతకు వచ్చిన పంట నేల వాలి నీట మునగటంతో పంట దిగుబడి తగ్గి పెట్టుబడులు రావడం కష్టంగా ఉంటుందని బాధిత రైతులు వాపోతున్నారు వరి పొలాల్లో చేరిన వరదనీటి ప్రభావంతో నేల భాగం బురదగా మారినాయి ఇక యంత్రాలతో వరి కోతలు కోయాలన్న కష్టంగా మారనున్నది ఈ పరిస్థితులలో యంత్రాలు తిరగడం కష్టం నేలతడిగా ఉన్న పరిస్థితుల్లో సకుటున ఒక ఎకరం వరి కోత యంత్రంతో ఒక గంట సమయం పట్టగా బురదగా ఉన్న నెలలు అదే ఎకరం పొలం వరి కోయాలంటే సుమారు మూడు గంటలకు పైగా పడుతుందని రైతులు వాపోతున్నారు మండలంలో గత వారం రోజుల క్రితం నుంచి వరి కోతలు ప్రారంభించారు కానీ ఇప్పటివరకు సుమారుగా 20 వేల ఎకరాల్లో మాత్రమే వరి కోతలు అయినాయని రైతులు అంటున్నారు ఇంకాను 30 వేల ఎకరాల్లో వరి కోతకు వచ్చి సిద్ధంగా ఉందని వారు తెలిపారు ఈ తుఫాన్ తగ్గి పొడిగా వాతావరణం అనుకూలిస్తేనే రైతులకు ఉపశమనం కలుగుతుందని వారు అంటున్నారు



దీనితో పాటుగా ఈదురు గాలులు తోడు కావడంతో కోతకు వచ్చిన వరి పైరు నేల వాలడంతో పంట నీట మునగటంతో కల్లూరు ప్రాంతంకు చెందిన పలువురు రైతులకు తీవ్రంగా నష్టం జరిగింది మండలంలోని ఒక రఘునాథ గూడెం గ్రామం లోనే సుమారు 300 ఎకరాలు వరి పైరు కోతకు రాగా ఈదురు గాలులతో పాటు వరద నీటిలో మునిగి పంట నష్టం వాటిల్లింది ఇలా రఘునాథ గూడెం లో కౌలు రైతు చల్లగొండ్ల వెంకటేశ్వరరావు అనే రైతు 10 ఎకరాలు మరో 10 ఎకరాలు తన సొంతంగా కలిపి వరి సాగు చేయగా 15 ఎకరాలు పంట చేతికి వచ్చిన దశలో నీటి మునిగిందని తన ఆవేదన వ్యక్తం చేశారు ఇంకాను మండలంలోని కల్లూరు కు చెందిన కుంచాల గురవయ్య పరిస్తితి కూడా ఇదే తీరుగా ఉందని ఆయన తెలిపారు ఇక పోతే చంద్రుపట్ల గ్రామంలో రఘునాథ బంజరు గోపాలదేవ బోయినపల్లి వాచ్యనాయక్ తండా కృష్ణయ్య బంజర కప్పల బంధం బత్తులపల్లి చెన్నూరు లింగాల తదితర గ్రామాల్లో సుమారుగా 1500 ఎకరాల్లో వరి పంట పక్వానికి వచ్చిన దశలో నేలవాలి నీట మునిగింది.

## జోరు వానలో కార్మికులను కలిసిన ఏఐటియుసి నాయకులు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
భారీ వర్షాల కారణంగా పలు చోట్ల పారిశుధ్యంతో పాటు ఇతరత్రా సమస్యలు తలెత్తడంతో జోరు వానను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న కార్మికులను ఏఐటియుసి నాయకులు కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్పొరేటర్ బిజి క్లెమెంట్ మాట్లాడుతూ భారీ వర్షం నుంచి -ఇబ్బందులు పడకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని కార్మికులకు సూచించారు. రెయిన్కోట్లు, బూట్లు, గ్లౌజులను తప్పని సరిగా ఉపయోగించాలన్నారు. నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పని చేస్తున్న కార్మికులను -ఆయన అభినందించారు. కార్మికులను కలిసిన వారిలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె -లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, కటుకూరి సతీష్రెడ్డి, వీరన్న తదితరులు ఉన్నారు.



## మొంథా తుఫాను భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### – కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
మొంథా తుఫాన్,భారీ వర్షాల నేపథ్యంలో మొంత తుఫాను తీరం దాటిన నేపథ్యంలో గత రాత్రి నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్ తెలిపారు ఈరోజు భారీ వర్షాల నేపథ్యంలో పలు సూచనలు ఇచ్చారు..లోతట్టు గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ,రైతులు,పశువుల కాపర్లు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని, అందుకోసం పోలీసు సిబ్బంది సేవలను వినియోగించుకోవాలని అయన ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో పలు ప్రధాన రిజర్వాయర్లు నిండుకుండలా ఉన్నాయని,ఈ వర్ష ప్రభావంతో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్న దృష్ట్యా నీటిపారుదల శాఖ అధికారులు, సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణగా ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పాటిస్తూ ఉండాలి... అత్యవసర వైద్య సేవల విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అత్యవసర పరిస్థితిలో తప్ప ప్రజలు ఇంటి నుంచి బయటికి రావద్దు అని సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఖమ్మం మున్నేరు వరద పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కాల్వవోడ్డు మున్నేరు వద్దకు ఎవరు రాకుండా, స్థానిక ప్రజలను అప్రమత్తం చేసేందుకు ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్త్, వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ.. అవసరమైతే వరద బాధిత కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపునకు ముందస్తు చర్యలను పర్యవేక్షిస్తున్న అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, టౌన్ ఏసీపీ రమణమూర్తి, తాసిల్దార్, ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు...

## నవంబర్ 25 లోపు షట్టర్ల అద్దె కోసం టెండర్ ఫారం సమర్పించాలి...

### – ఖమ్మం డెయిరీ ఉపసంచాలకులు రవికుమార్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు అద్దె ప్రాతిపదికన కేటాయించుటకు గాను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోగా టెండర్ ఫారాలు సమర్పించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు కే. రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం డెయిరీ ఆవరణలో నిర్మించిన 10 రూముల షట్టర్లు నెలసరి అద్దె ప్రాతిపదికన కనిష్టంగా నెలకు 15 వేలు (18 శాతం జిఎస్టి తో కలిపి) చెల్లించుటకు ఆసక్తి గలవారు ఒక వేయి రూపాయలు చెల్లించి, టెండర్ ఫారాలు స్వీకరించి, పూరించిన టెండర్ ఫారాలను నవంబర్ 25 మధ్యాహ్నం 3.00 గంటలలోపు ఖమ్మం పాల కేంద్రం, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నందు సమర్పించాలని అన్నారు. కలెక్టరేట్ నందు నవంబర్ 25న సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు టెండర్లను అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో తెరవడం జరుగుతుందని, వివరాలకు 9121160585, 9959877109 నందు సంప్రదించాలని ఖమ్మం డెయిరీ ఉప సంచాలకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## DEET వేదికను నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వినియోగించుకోవాలి...

### – జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
DEET వేదికను నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు వినియోగించుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఎన్. విజయలక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు/ ఉద్యోగార్థులకు తెలంగాణా డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ (DEET) ఆన్‌లైన్ వెబ్ సైట్ https://deet.telangana.gov.in ప్లాట్‌ఫామ్ ద్వారా ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని, ఖమ్మం జిల్లా నందు ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు/ ఎస్టీ ఉద్యోగార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం 30, అక్టోబర్ 2025

## నిండా ముంచిన మొంథా

- ఈదురు గాలులతో భారీ వర్షాలు
- నేలకొరిగిన పంటలు..భారీ నష్టం



3 లో..



# మట్టిమాఫియా ఇష్టా రాజ్యం



- అధికారుల నిర్లక్ష్యం
- ప్రజల ప్రాణాలతో చెలగాటం
- నాయకుల అండతో యదేచ్ఛగా మట్టి తవ్వకాలు

అశ్వారావుపేటఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండలంలోని పెరాయగూడెం ప్రాంతంలో మట్టి మాఫియా రాజ్యమేలుతోంది. రాత్రింబగళ్లు జేసీబీలు, హిటాచీలు, ట్రాక్టర్లు, టిప్పర్ల సాయంతో పొలాలు, చెరువులు తవ్వి, సారవంతమైన మట్టిని అశ్వారావుపేట పట్టణం వైపుగా తరలిస్తున్నారు.ఈ అక్రమ మట్టి రవాణాపై ప్రజలు పదేపదే ఫిర్యాదులు చేసినా, అధికారుల నుంచి ఎలాంటి చర్యలు కనిపించకపోవడంతో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహం నెలకొంది.

2 లో..




## డిసెంబర్ 26న ఖమ్మంకి దండుగా కదులుదాం

- బస్తీలు, పల్లెల్లో సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ఘనంగా జరపాలి
- ప్రజాక్షేత్రంలో ఉండి విస్తృతంగా ప్రచారం చేపట్టాలి
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని

2 లో..

కొత్తగూడెం ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో జరిగే శతవసంతాల ముగింపు బహిరంగ సభకు ప్రతి పల్లె, బస్తీ నుంచి దండుగా కదలాలని, అందుకోసం పార్టీ శ్రేణులు నిరంతరం శ్రమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో జరిగిన కొత్తగూడెం పట్టణ కౌన్సిల్ సమావేశానికి అయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు.

# సెక్యూరిటీ గార్డును కాటేసిన కట్లపాము

- హుటాహుటిన ఆస్పత్రికి ఆస్పత్రికి తరలింపు
- 48 గంటలుగా కొత్తగూడెంలో చికిత్స
- ప్రాణాలతో బయటపడ్డ సెక్యూరిటీ గార్డు

మణుగూరు ఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో మురళి మ్యాన్ పవర్ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్న ప్రైవేట్ సెక్యురిటి గార్డు దొనికెన శ్రీను మంగళవారం నార్త్ 84 డిపి వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో అత్యంత ప్రమాదకరమైన విషపూరిత కట్లపాము అతనిని కాటు వేసింది.



2 లో..

# జామాయిల్ వ్యాపారంలో హవాలా డబ్బు..!!

- జిఎస్టి బిల్లులో కూడా అనధికార లెక్కలు
- నట్టేట రైతుని, ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కాంట్రాక్టర్లు..?

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట పట్టణంలో విస్తృతంగా జామాయిల్ వ్యాపారం గత 20సంవత్సరాల నుండి నడుస్తూనే ఉంది. అహర్నిశలు కష్టం చేసి రైతు పంట పండించే నాటికి ఆంధ్ర జంగారెడ్డిగూడెం నుండి మధ్య దళారీలు కొంత మంది ప్రత్యక్షం అయ్యి నేరుగా ఇతర రాష్ట్రాల వారికి నరికించిన సరుకును తొలుతారు.సుమారు అక్కడ లారీ కిరాయితో సంబంధం లేకుండా రూ 12వేలు ప్రస్తుత మార్కెట్ రేటు మాట్లాడుకొని తోటలోకి రైతుకి చీప్ అండ్ బెస్ట్ రూ 4వేలు నుండి రూ 5వేలు వరకు రేటు ఇచ్చి రంగం లోకి దిగుతారు. రైతుని నట్టేట ముంచటం ఒక ఎత్తైతే, అసలు మెలిక ఇక్కడే ఉంది.



2 లో..

# మట్టి మాఫియా రాజ్యం

**–నాయకుల అండతో యథేచ్ఛగా దందా**



ప్రజల ఫిర్యాదులను అధికారులు పట్టించుకోకపోవడం, మట్టి మాఫియాను కళ్లజూస్తూ చూడటం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోంది. ఒక లీడర్ ఫోన్ చేస్తే చాలు, పర్మిషన్ లేకున్నా వెంటనే పర్మిషన్ వచ్చేస్తుంది అని స్థానికులు విమర్శిస్తున్నారు. తాసిల్దార్‌ను పలుమార్లు ఫోన్ ద్వారా సంప్రదించినా స్పందన రాకపోవడంతో ప్రజలు నిరాశ చెందారు. చివరకు ఫోన్ ఎత్తిన తాసిల్దార్ మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతి ఇవ్వలేదు అని స్పష్టం చేసినా, అదే సమయంలో తవ్వకాలు యథావిధిగా సాగిపోవడం దీనికి కొసమెరుపు అయ్యింది.

**–చెరువులు గుంతలైపోతున్నాయి,, పంట భూములు పాడవుతున్నాయి**

ఈ అక్రమ తవ్వకాల వల్ల చెరువుల్లో లోతైన గుంతలు తవ్వబడుతున్నాయి. వర్షాకాలంలో నీటిముగ్గు పెరిగి పశువులకు, కాపరులకు ప్రమాదం పొంచి ఉంది. పంట భూముల్లో మట్టి తొలగిపోవడంతో సాగుకు అనుకూల పరిస్థితులు లేకుండా రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు.ప్రజలు చెబుతున్న మాటల్లో బాధ స్పష్టంగా కనిపిస్తుంది.తమ భూములు గుంతలయ్యాయి, చెరువులు చీలిపోయాయి, కానీ అధికారులు మాత్రం చూడనట్టే ఉన్నారు.

**–రోడ్లపై అదుపు తప్పిన ట్రాక్టర్లు .. ప్రమాదంలో విద్యార్థుల ప్రాణాలు**

స్కూలు మొదలయ్యే సమయాల్లో, వదిలే సమయాల్లో లైసెన్స్ లేని డ్రైవర్లు నడిపే ట్రాక్టర్లు రోడ్లపై వేగంగా దూసుకుపోతున్నాయి. వాహనాలకు సరైన ఫిట్నెస్ లేకపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం పెరుగుతోంది. ట్రాక్టర్ ల రవాణా మార్గాలు ఎక్కువగా పాఠశాలల దగ్గర గుండా వెళ్ళడం ప్రజలను మరింత భయభ్రాంతులకు గురి చేస్తోంది. “మన పిల్లల స్కూలు బాటే మట్టి మాఫియాకు మార్గమైంది” అని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**–ఇది ఏ చట్టం?..ప్రజల ప్రశ్న**

తాసిల్దార్ పర్మిషన్ లేదు అంటున్నా, తవ్వకాలు ఆగకపోవడం ప్రజల్లో ఆగ్రహం రగిలిస్తోంది. సామాన్యుడికి ఒక చట్టం, లీడర్ మాటకే మరో చట్టమా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**–జిల్లా అధికారులు దృష్టి పెట్టాలి**

మట్టి మాఫియా, ఇసుక మాఫియా ఇలా రెండింటి కలయికతో ప్రాంతంలోని పర్యావరణ సమతుల్యతకు ముప్పు ఏర్పడింది. చెరువులు, పంటభూములు, రహదారులు నాశనమవుతుండగా అధికారులు మాత్రం మౌనం వహిస్తున్నారు.నాయకుల అండదండలతో మాఫియా నిర్భయంగా దందా కొనసాగిస్తుండటంపై ప్రజలు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిపిఐ పార్టీలో చేరికలు





మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రజా పోరాటాలు ఉద్యమాలకు ఆకర్షితులై సిపిఐ లో చేరుతున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు.డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామానికి చెందిన సుమారు 30 కుటుంబాలు బుధవారం ఎస్కె సాబీర్ పాషా సమక్షంలో సిపిఐ పార్టీలో చేరారు.వీరికి ఎర్ర జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పులిగల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో అనేక ఉద్యమాలు, పోరాటాలు చేసిన చరిత్ర ఉందని భూస్వాములకు వ్యతిరేకంగా, పీడిత ప్రజానీకానికి అండగా ఉంటూ కార్మిక కర్షక, పేద బడుగు బలహీన వర్గాలకు అనునిత్యం వారికి అండగా ఉంటూ వారి సమస్యల సాధన కోసం పనిచేస్తూంధని, భూస్వామ్యులను ఎదిరించి దొరల గడీలను వద్దలు కొట్టిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదన్నారు.ఈ ప్రాంతం అభివృద్ధిలో సిపిఐ పాత్ర మరువలేనిదని, సిపిఐ అధికారంలో ఉన్న లేకున్నా ఈ ప్రాంత పేద ప్రజల కోసం అను నిత్యం పోరాటాలు కొనసాగించిందన్నారు. పినపాక నియోజకవర్గంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక పదవులు అనుభవించిన చరిత్ర సిపిఐ పార్టీదని, పార్టీలో ఎమ్మెల్యేగా ఎంపీలుగా గెలిచి ఈ ప్రాంతంలో నియోజకవర్గ అభివృద్ధిలో సిపిఐ ఎనలేని కృషి చేశారని వారి సేవలు మరువలేనిదన్నారు. అధికారం ఉన్నా లేకున్నా పేద ప్రజల కోసం నిత్యం పనిచేసే కమ్యూనిస్టు పార్టీని ప్రజలు ఆకర్షితులై నేడు సామాన్య గూడంలో 30 కుటుంబాలు చేరిక జరిగిందని ఇది శుభ పరిణామం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి పనిచేసే వారితో ముందుకు సాగాలన్నారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి,మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, సీపీఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శిలు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మాజీ ఎంపీపీ ఎదారి రమేష్, సొందే కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డును కాటేసిన కట్లపాము

వెంటనే పాము కాటువేసిందని గమనించిన శ్రీను తోటి సెక్యురిటి సిబ్బందికి సమాచారం అందించడంతో స్పందించిన సిబ్బంది అంబులెన్స్ ద్వారా మణుగూరులోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ముందుగా ఎటువంటి విషసర్పమో తెలియకపోవడంతో మళ్లీ సెక్యూరిటీ సిబ్బంది వెళ్లి చూడగా భయంకరమైన కట్లపాము అక్కడే ఉంది. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీను కొత్తగూడెం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.సెక్యురిటి సిబ్బంది రక్షణ విషయం పట్ల సెక్యురిటి ఆఫీసర్ శ్రీనివాసరావు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సెక్యురిటి సిబ్బంది ఆరోపిస్తున్నారు.

## జామాయిల్ వ్యాపారంలో హవాలా డబ్బు..!!

ఇతర రాష్ట్రాల వారితో మాట్లుకున్న రెట్ ప్రకారం అనధికార డబ్బును ప్రభుత్వ లెక్కలోనికి రాకుండా హావల క్యాష్ ను సినిమా పక్కిలో రూ 10ల నోటు నంబర్ చెప్తే సెట్లు లక్షల్లో వీరిక రావల్సిన అమౌంట్ విజయవాడ, రాజమండ్రి, ఏలూరు,తదితర ప్రదేశాలలో తీసుకుంటారు. ఇలా తీసుకునే అమౌంట్ రూ 30 లక్షల పైమాటే. ఇలా ఒకరకంగా ప్రభుత్వానికి టాక్స్ కట్టకుండా ఎగవేత,రెండు రైతుని నట్టేట ముంచిన తక్కువ రేటుకు కొనుగోలు,మూడు ప్రభుత్వానికి కట్టాల్సిన జీఎస్టీ ఎగవేత.అన్ని రకాలుగా మోసం.వీరి నైజం. వేబిల్ తయారు చేసేటప్పుడు సరుకు విలువ తక్కువ అంటే రూ 4వేలు ధర చూపించి 10లో ఒక్క బండికి మాత్రమే జీఎస్టీ కడతారు.మిగతాది అంత జీరో లో అధికారులను డుమ్మా కొట్టించటమే,ఈ వ్యవస్థ మొత్తం అధికారులకు తెలిసినా నోరుమెదపక పోవటానికి కారణమేంటో దేవుడికేరుక. ఇటీవలే ఇంకా బరితెగించి హవాలా క్యాష్ అశ్వారావుపేట బస్ స్టాండ్, స్థానిక రెస్టారెంట్లలో జరగటం విడ్డూరం.పెద్ద మొత్తంలో నల్లధనాన్ని జామాయిల్ వ్యాపారం రూపంలో మార్చి పంపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.“మొత్తం డబ్బు లావాదేవీలపై సమగ్ర విచారణ జరుపాలని హవాలా లింక్స్ ఉన్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్థిక నేర విభాగాన్ని కూడా రంగంలోకి దిగాలని ఆర్థిక వేత్తలు ఆకాంక్ష.పట్టణ వ్యాపార వర్గాల్లో ఈ ఘటన కలకలం రేపింది. జామాయిల్ వ్యాపారంలో నల్లధనం తరలింపులు కొనసాగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## డిసెంబర్ 26న ఖమ్మం నగరానికి దండుగా కదులుదాం




సిపిఐ శతవసంతాల ఉత్సవాలు కేవలం పార్టీ వేడుకలుగా కాకుండా, ప్రజల ఉద్యమ చరిత్రను గుర్తు చేసే సమయంగా వుండాలని, ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పోరాడిన సిపిఐ చరిత్ర నేటితరానికి ఆదర్శనంగా ఉండేలా మండల, గ్రామ స్థాయిలో ఉత్సావాలు నిర్వహించాలని, వందేళ్ల ఉత్సవాలు సిపిఐ ఆలోచనలను, విలువలను కొత్త తరం వరకు తీసుకెళ్లే అవగాహన కార్యక్రమాలుగా మలచాలని సూచించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ డిసెంబర్ 26వరకు పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రచారాన్ని విస్తృతం చేయాలని సూచించారు. వందేళ్ల సిపిఐ ఉత్సావాలను వేదికగా చేసుకొని కార్మికులు, కూలీలు, రైతులు, ఉద్యోగులు, యువత, మహిళల సమస్యలపై విస్తృత చర్చలు, సదస్సులు, ర్యాలీల ద్వారా ప్రజా చైతన్యం పెంచాలని సూచించారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామంలో ఎర్రజెండా ఎగురవేయాలని, సిపిఐ శతాబ్ది ఉత్సవాలను ప్రజల పండుగగా మార్చాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మర్రి గోపి కృష్ణ, మాచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, జిల్లా నాయకులు కందుల భాస్కర్, వంగ వెంకట్, గెద్దాడు నగేష్, రమణమూర్తి, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# అధికారయాంత్రంగం అప్రమత్తంగా ఉండాలి

-ముందస్తు జాగ్రత్త చర్యలతో నష్టాన్ని నివారించండి
- సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు భాగస్వామ్యం కావాలి
-ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెంఆర్సి, సూర్య (మేజర్న్యూస్)-మొంథా తుఫాన్ ప్రభావంతో భద్రాది జిల్లాలో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేయాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, వ్యవసాయ శాఖ, ప్రజారోగ్య, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఫోన్ చేసి పలు సూచనలు చేసారు. భారీ వర్షాలతో తీవ్రమైన నష్టం వాటిల్లె పరిస్థితులు ఉన్నందున ఆ నష్టాన్ని నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నష్టాన్ని నివారించాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులు ప్రజాక్షేత్రంలో అంటూ ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు. భారీ వర్షాలతో ముంపుకు గురై ఇబ్బందులు పడుతున్న ప్రజలను నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకునేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధంగా ఉండాలని, సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొనాలని కోరారు. ప్రజల సైతం అప్రమత్తంగా ఉండి ఎలాంటి ప్రమాదాల గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## నిండా ముంచిన మొంథా

-ఈదురు గాలులతో భారీ వర్షాలు
-నేలకొరిగిన పంటలు..భారీ నష్టం



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-మొంథా తుఫాను పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, మణుగూరు మండలాలపై తీవ్ర ప్రభావం పడింది. తుఫాను ఒక్కసారిగా తన దిశను మార్చుకుని తెలంగాణా వైపు పయనించడంతో ఆ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ముఖ్యంగా పినపాక మండల వ్యాప్తంగా వరి, మిర్చి,పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈదురుగాలులతో పంటలు పూర్తిగా నేలకొరిగాయి. తుఫాను ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు.

## అయ్యప్ప భక్తి మార్గం సేవా భాగ్యం

-తహసీల్దార్ వెంకటేశ్వర్లు...



భద్రాచలం ఆర్సి, సూర్య( మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో ప్రతి బుధవారం జరుగుతున్న నిత్య అన్నదానం కార్యక్రమంలో భద్రాచలం తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్న ఆయన భక్తులకు స్వయంగా అన్నం వడ్డించి సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. అన్నదానం మహత్యాన్ని వివరించిన తహసీల్దార్ అన్నదానం అన్నది దైవ సేవల్లో శ్రేష్ఠమైనది అన్నదాత సుఖీభవ అనే దైవ సందేశాన్ని ప్రపంచానికి తెలియజేస్తూ అనేక మందికి ఆకలి తీర్చటం ద్వారా పుణ్యఫలితాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. భక్తి వినయం నియమాచరణలతో సాగేదే అయ్యప్ప మార్గమని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల దీక్ష, అయ్యప్ప స్వామి భక్తి మార్గం సద్గుణాల పెంపు, సహనం,సమానత్వానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన గుర్తుచేశారు. శబరిమల యాత్ర మనోనిగ్రహం, క్రమశిక్షణ, భక్తి అనే మూడు విలువల సమ్మేళనం అని వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వేద మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరహర స్వామీ శబరిమలయ్య నినాదాలతో దేవాలయ పరిసరాలు మ్రోగిపోయాయి. పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి విచ్చేశారు. ఈ సేవా కార్యక్రమం నిర్వహణలో దేవాలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప మాల దీక్ష స్వాములు పాల్గొన్నారు .భక్తులు కీలక పాత్ర పోషించారు. ప్రతి వారమూ భక్తుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## పిఆర్టియూ టిఎస్ రాష్ట్రకార్యదర్శిగా తోటమల్ల సురేష్ బాబు నియామకం



భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)-ప్రోగ్రెసివ్ టీచర్స్ రికగ్నైజ్డ్ యూనియన్ తెలంగాణా రాష్ట్ర(పిఆర్టియూ టిఎస్) కార్యదర్శిగా భద్రాచలం పట్టణానికి చెందిన తోటమల్ల సురేష్ బాబును నియమించారు. ఈ మేరకు పిఆర్టియూ రాష్ట్ర అధ్యక్షులు పుల్గమ్ దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షంగౌడ్ బుధవారం నియామకపు ఉత్తర్వులు విడుదల చేసారు. సురేష్ బాబు1998 లో ఉపాధ్యాయుడిగా నియామకమైన దగ్గరనుండి గత 27 సంవత్సరాలుగా పిఆర్ టియూ సంఘం లో క్రియాశీల కార్యకర్తగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం సురేష్‌బాబు చర్ల మండలం తేగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూలు అసిస్టెంటు ఫిజికల్ సైన్స్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పచెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను రాష్ర కార్యదర్శిగా నియమించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష ప్రధానకార్యదర్శిలు పుల్గమ్ దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షంగౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా సురేష్ బాబును నియమించటం పట్ల రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస రావు ,కె.వి రమణ,రాష్ట్ర నాయకులు బత్తుల శ్రీను, సిహెచ్ వేణు, జిల్లా అధ్యక్ష,కార్యదర్శిలు పి.నరసయ్య, ప్రభాకర్, చెర్ల మండల అధ్యక్ష కార్యదర్శిలు ఎస్ఎస్ఎస్ రవికుమార్, వీరభద్రం భద్రాచలం మండల అధ్యక్ష ,కార్యదర్శి లు బి.కృష్ణ టి .రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు.

## ఇరవెండిలో ఉచిత వైద్య శిబిరం విజయ వంతం



బూర్గంపాడు,సూర్య (మేజర్న్యూస్ )-బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్సి స్టిట్యూట్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో బూర్గంపాడు మండలం ఇరవెండిలో బుధవారం నిర్వహించిన శిబిరం విజయవంతం అయింది. ఈ శిబి రాన్ని తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ప్రారంభించారు. ఈ శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. మొత్తం 360 మందికి పరీక్షలు పూర్తి చేశారు. క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, ఇరవెండి మాజీ సర్పంచి. కొర్సా లక్ష్మి, డా. రవిశంకర్, డా. శ్రావణ్ కుమార్, డా. ప్రభాకర్, డా. రేణుక, డా. ప్రవళిక, మేనేజర్లు లక్ష్మణ్, బిందు, స్థానిక పెద్దలు ఏం ప్రకాష్, ఎన్ .నాగిరెడ్డి, టి.రవి తదితరులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ సెంటర్లో బస్టాండ్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

-టీ తాగుతూ...అందరినీ ఆప్యాయంగా పలకరింపు



మణుగూరు ఆర్సి,సూర్య(మేజర్ న్యూస్)- ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని అంబేద్కర్ సెంటర్‌లో బస్టాండ్ ఏర్పాటుకు కావాల్సిన స్థలాన్ని బుధవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. మణుగూరు మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌తో బస్టాండ్ స్థల పరిశీలన చేసి అనంతరం సాధారణ ప్రజలతో మమేకమై వారితో కూర్చుని టీ తాగి అక్కడే ఉన్న ప్రజలతో కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

-వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే





మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)-అశోక్‌నగర్‌లోని గిరిజన బాలుర వసతి గృహాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అమలు చేస్తున్న భోజన మెనూ గురించి ఆరా తీశారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు, సౌకర్యాల గురించి స్వయంగా విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, కావాల్సిన ఇతర మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఆహారాన్ని పరిశీలించారు. స్వయంగా తరగతి గదులకి, విశ్రాంతి గదులను, వంటశాల, స్టోర్ రూములకు వెళ్లి పరిశీలించారు. వసతి గృహాల్లో చేరిన విద్యార్థుల సంఖ్యను ధ్రువీకరించి, ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు కల్పించే వసతి సౌకర్యాలను హాస్టల్ సిబ్బంది తెలిపారు. విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని తెలుపుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నతమైన విద్య, పౌష్టిక ఆహారం, వసతులు విషయంలో రాజీ పడకుండా నిధులను మంజూరు చేస్తుందని విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా నాయకురాలు మానస తదితరులు పాల్గొన్నారు.

## నాలుగో వార్డ్ పరిధిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలి....!

-గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం

భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)-నాలుగో వార్డ్ పరిధిలోని మేదర బజార్ గొల్ల బజార్ డాక్టర్ చంద్రప్రసాద్ వీధి తదితర ప్రాంతాలలో రోడ్డులను మరమ్మతులు చేపట్టాలని ఆ వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్‌కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోడ్లను తోవ్వేరని ఆ తర్వాత వాటిని మరమ్మతులు చేయటం మరిచారని అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని మూడు వీధిలలో రోడ్లు పూర్తిగా ఇవ్వడంతో ద్విచక్ర వాహనాలు సైతం తిరిగే అవకాశం లేకుండా పోతుందని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ నిధుల నుండి వెంటనే రోడ్లను మరమ్మత్తు చేపట్టాలని లేని ఎడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం శాఖ కార్యదర్శి ఎస్‌డి ఫిరోజ్, అభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్ రావు, పివి సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వరబాబు, బిర్రు సుధాకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# సెక్యురిటి గార్డుల ప్రాణాలకు రక్షణ కరువు

-డ్యూటీ పాయింట్ల వద్ద విష సర్పాలు
-నార్త్ 84 డిపిలో చీకట్లోనే విధులు
-పట్టించుకోని సింగరేణి అధికారులు







మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్న్యూస్)- సింగరేణి సంస్థ ఆస్తులను కాపాడేందుకు నియమించిన ప్రైవేట్ సెక్యురిటి సిబ్బందికే రక్షణ కరువైంది. చిమ్మ చీకట్లో బిక్కుబిక్కుమంటూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రమాదకరంగా చిమ్మచీకటిగా ఉండే నార్త్ 84 డీపీ వద్ద రాత్రివేళల్లో ఇద్దరికి డ్యూటీ వేయమని సెక్యురిటి ఆఫీసర్ శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్ద ప్రమాదం జరగడం లేదని సర్దుకుపోతున్నామని.. మరి కొన్ని సమయాల్లో మా పరిస్థితి ఏంటి అని ప్రశిస్తే ఎగతాళిగా నవ్వుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతిలో లాఠీ ఉందా..తలకు టోపీ ఉందా.. అని చూస్తున్నారు కానీ ప్రైవేట్ సెక్యురిటి సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాము ఏమై పోయినా పర్వాలేదని సెక్యూరిటీ ఆఫీసర్ వ్యవహరిస్తున్నారన్నారని ఆరోపించారు. ఎవరైనా ప్రశ్నిస్తే నీకు ఇష్టం ఉంటే డ్యూటీ చెయ్యి లేకపోతే సీఎంపీఎఫ్ తీసుకుని పూర్తిగా డ్యూటీ బంద్ చేయమని బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. మురళి మ్యాన్ పవర్ ద్వారా 195 మంది సెక్యురిటి గార్డులు పనిచేస్తుండగా ప్రస్తుతం కొంతమంది సిబ్బంది సెక్యురిటి ఆఫీసర్ వేధింపుల వల్లనే డ్యూటీకి రావడం లేదని సమాచారం.

# గ్రామ సమస్యలను పరిష్కరించాలి

-ఎమ్మెల్యే జారే కు పట్టభద్రులు వినతిపత్రం అందజేత
-స్పందించిన ఎమ్మెల్యే సంభందిత అధికారులకు ఆదేశాలు



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలో ప్రధాన సమస్యలు జనరల్ జూనియర్ కాలేజీ, ఐ.టి.ఐ, పాలిటెక్నిక్ వంటి వృత్తి విద్యా కోర్సులకు సంభందించిన కాలేజీల ఏర్పాటు. డ్రైనేజ్ లో మురుగు పోక నిల్వ ఉండి దుర్వాసన, దోమల వృద్ధి నివారణకు చర్యలు చేపట్టాలని దమ్మపేట గ్రామ పట్ట భద్రులు కోరారు.ఈ మేరకు మండలపరిధిలో గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణను బుధవారం దమ్మపేట గ్రామ పట్ట భద్రులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నూతన గ్రంధాలయంకు స్థలం కేటాయించారని, ఆ గ్రంధాలయంకు ఆధునిక టెక్నాలజీ వసతులతో, పోటీ పరీక్షలకు సైతం దీటుగా ఏర్పాటుచేసి, నిర్వహణలో గ్రామ పట్టభద్రుల భాగస్వామ్యం ఉండేటట్లు చేయాలని కోరారు. రద్దీ ప్రాంతంలో రోడ్ల పై వ్యాపారుల ఆక్రమణ తొలగించాలని, హిందూ స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించే దగ్గర చుట్టూ కాంక్రీట్ ఫ్లోర్ నిర్మాణం, స్మశానంకు పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణం చేపట్టాలన్నారు. డ్రైనేజ్ పై ఫుట్ పాత్ నిర్మాణం, రామాంజనేయ కుంట చుట్టూ వాకింగ్ చేసే ఏర్పాటు చేయాలని, గ్రౌండ్ ఏర్పాటు చేయాలని, వెజ్ మార్కెట్ ను ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన గల దమ్మపేట గ్రామ పంచాయితీ స్థలము లో ఏర్పాటు చేయాలన్నారు. మాంసం దుఖాణాలను ఊరు బయట స్థల సేకరణ చేసి ఏర్పాటు చేయాలని, బస్టాండ్ ఆధునీకరణ చేసి సత్తుపల్లి నుండి మందలపల్లి మీదగా అశ్వారావుపేటకి వచ్చే, వెళ్ళే బస్సులను దమ్మపేట బస్టాండ్ మీదగా వచ్చే ఏర్పాటు. నిరుపయోగంగా ఉన్న షాదీఖానాను ఉపయోగంలోకి తీసుకురావడం పై దృష్టిసారించి పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే సంబంధిత ప్రతి శాఖకు సంబంధించిన అధికారులతో మాట్లాడి చేయవలసిన పనుల పై దిశా నిర్దేశం చేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో దమ్మపేట పట్ట భద్రులు ఆంగోతు బాలాజీ, గట్ల నాగరాజు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, వనమా శ్రీనివాసరావు, పానుగంటి వేణు ఉన్నారు.

## పాల్వంచ సొసైటీ ద్వారా 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

-సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా మండలం పరిధిలో 5 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,ప్రభుత్వ మద్దతు ధరకు రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేయనున్నామని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో బుధవారం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు,వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మండల పరిధిలోని రెడ్డిగూడెం(ప్రభాత్ నగర్), కారేగట్టు, సోముల గూడెం, నాగారం, మున్సిపాలిటీ పరిధిలోని పేటచెరువు, ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని అన్నారు.ఈ సంవత్సరం వరి ధాన్యం సాధారణ రకం రూ 2,369, ఏ గ్రేడ్ రకం రూ 2,389,ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించిందన్నారు. సన్నరకం దాన్యానికి క్వింటాలకు రూ 500 బోనస్ ఇవ్వనున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పాల్వంచ సొసైటీలో కార్యదర్శిగా(సీఈవో) గా పనిచేస్తున్న జి లక్ష్మీనారాయణ (శ్రీను) బూర్గంపాడు సొసైటీ కి బదిలీ అయ్యారు.పాల్వంచ నూతన కార్యదర్శిగా బత్తిన వెంకటప్రసాద్ బుధవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా కొత్వాల తో పాటు పాలకవర్గం సభ్యులు సిబ్బంది లక్ష్మీనారాయణ ను శాలువా బోకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్,డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు,చౌగాని పాపారావు,సామా జనార్ధన రెడ్డి, జరభన సీతారాం బాబు,భూక్య కిషన్, ఎర్రంశెట్టి మధుసూదన్ రావు, కార్యదర్శులు బివి ప్రసాద్,జి లక్ష్మీనారాయణ,ఏ ఈ ఓ అణురిక, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన గద్దల రమేష్



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం నేషనల్ కోఆర్డినేటర్ గా నియమితులైనా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితంను టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ బుధవారం హైదరాబాద్ లోని అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాగరిగారి ప్రితంకు గద్దల రమేష్ శుభాకాంక్షలు తెలిపి పూలబొకే అందించి శాల్వతో సన్మానించారు.ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ నాగరిగారి ప్రితం జాతీయ కాంగ్రెస్లో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## కేజిబివి కళాశాలలోని విద్యార్థులకు నూతన వస్త్రాలు బహుకరణ



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార ప్రసారాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా టిఆర్ వికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో పాల్వంచలోని కేజిబివి కళాశాలలోని అర్బన్,సెమి అర్బన్ 20 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ సందర్భముగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువు కోవాలని ,క్రమశిక్షణ తో ఉండి ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. అబ్దుల్ కలాం,సర్ సి వి రామన్ లను ఆదర్శముగా తీసుకోని భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. భవిష్యత్తులో మీకు ఏలాంటి అవసరం ఉన్నతాము సహాయం చేస్తామని, ఈ ఎకాడమిక్ సంవత్సరం లో 10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి రూ 5000లు టిఆర్ వికేఎస్ యూనియన్ తరపున అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ సందుపట్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాశం రవిబాబు, జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు , జెన్కో అడిషనల్ సెక్రటరీ రాసురి శ్రీనివాస్, జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు ,కేటీపీస్ 7వ దశ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలువ రవికుమార్ యాదవ్,వైటిపిఎస్ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లెల వీరనారాయణ, నాదేళ్ల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు నేలమట్టి ఏమైనా ఇల్లు



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలో మామిళ్ళ వాయి రెవెన్యూ గ్రామం వెంకటాపురంలో అల్పపీడను ప్రభావం వలన మొంతా తుఫాన్ వల్ల సోమవారం రాత్రి గుండి వీరయ్య ఇల్లు పూర్తిగా నేలమట్టం అయింది. ఈ సంఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని,ఆ ప్రాంతానికి జిపిఓ నరసింహారావు పరిశీలించి రూ 51000 ఆస్తి నష్టం జరిగినట్లు పంచినామా నిర్వహించారు. అనంతరం బాధిత కుటుంబానికి జిసిసి రేషన్ సెంటర్ నుండి 25 కేజీల బియ్యం, అందజేసినట్లు తహసిల్దార్ మణిధర్ తెలియజేశారు.

# కొత్తగూడెం ఏరియాలోని సమస్యలను పరిష్కరించాలి

**- ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,**
**-జిఎం కార్యాలయంలో స్ట్రక్చర్ కమిటీ మీటింగ్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్న్యూస్) – సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో యాజమాన్యంతో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, స్ట్రక్చర్ కమిటీ మెంబర్స్ పాల్గొని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా పలు అంశాలను ప్రతిపాదించారు. దీనిలో భాగంగా సత్తుపల్లి డిస్పెన్సరీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మహిళా ఉద్యోగులకు గైనకాలజిస్ట్ లేడీ డాక్టర్ ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలో ఉన్న సోలార్ ప్లాంట్ లో సింగరేణి సంస్థ నుండి సూపర్వైజర్ లో సిబ్బంధిని ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో మ్యాన్ పవర్, ప్లేడేలు పెంచే ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియా నుండి సత్తుపల్లి వరకు ఏరియా వర్క్ షాప్ ఆధ్వర్యంలోనే రిపేరింగ్ వర్క్ చేయడం జరుగుతుందని, ప్రొడక్షన్ అంతరాయం అవకుండా ఉండేందుకు తగిన మ్యాన్ పవర్, ప్లే డేలు పెంచే విధంగా చూడాలన్నారు. జీ.కే ఓసిపి నుండి గతంలో సత్తుపల్లి జేవియర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్, ఇతర ఏరియాలకు డిప్యూటేషన్ మీద పంపిన ఉద్యోగులను మరల వీ.కే ఓ. సి.పి, మైన్ కు రిటర్న్ చేసే విధంగా ఏర్పాటు చేయాలని, జి.ఎం ఆఫీస్ నందు క్యాంటీన్ ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఏరియాలో ఉన్న డిపార్ట్మెంట్స్ లకు జి.ఎం ఆఫీస్ నుండి (ఏరియా వర్క్ షాప్) (సివిల్) (వీ.టి.సి), (ఎస్.ఎన్.పి.సి) లకు క్యాంటీన్ ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని,సత్తుపల్లి జే.వి.ఆర్, ఓపెన్ కాస్ట్ మరియు కిష్టారం ఓపెన్ కాస్ట్ లో ఆఫ్ లోడింగ్ లో పనిచేయుచున్న ఓవర్ మెన్ లకు నైట్ షిఫ్ట్ చార్జింగ్ అలవెన్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పివికె 5బి షాఫ్ట్, సీ.ఎం డిస్టిక్‌లో వర్కింగ్ ప్లేస్ లో వెంటిలేషన్ ప్రాబ్లం ఉందని తెలిపారు.మ్యాన్ రైడింగ్ ను అన్ని షిఫ్ట్ లలో పూర్తిస్థా యిలో నడపడం లేదని, ఎఫ్.ఎస్ 1 బెల్టు, ఎఫ్.ఎస్ 2 బెల్టు వెంబడి వెంటిలేషన్ మెరుగుపరచాలని, కొత్త సర్కులర్ ప్రకారం డిపెండెంట్ ఉద్యోగాలు, ఉద్యోగుల చెల్లెలకు ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. జేవిఆర్ సిహెచ్ పి లోని సైలో బంకర్ లిఫ్ట్ పనిచేయడంలేదని దాని ప్లేస్ లో కొత్తది ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం ఏరియా లోని పాత జి. ఎం ఆఫీస్ నుండి రుద్రంపూర్ వచ్చే హైవే పక్కన ఉన్న ఫిల్టర్ బెడ్ ఏరియా లో స్ట్రీట్ లైట్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి నుండి ప్రొడక్షన్ ఎక్కువ వస్తున్నందున స్పెషల్ ఇన్సెంటివ్ ఇచ్చే విధంగా చూడాలని, అదేవిధంగా ఇప్పుడు కూడా ఇన్సెంటివ్ గురించి మాట్లాడడం జరిగింది, అలాగే పాత జిఎం ఆఫీస్ లో ఉన్నటువంటి క్లీనింగ్ సంబంధించిన సమస్యలపై అలాగే పి.వి.కే 5బి షాఫ్ట్ లో ఉద్యోగుల ప్రమోషన్స్, టెక్నీషియన్స్ ట్రాన్స్ఫర్స్, ఇతర సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కమిటీ

# బహుముఖ విస్తరణతోనే సింగరేణి భవిష్యత్

**-ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**
**-విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్**
**- మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**
**-సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు**
**- సీఎండీ బలరామ్**






కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –ప్రతి పనిలో, ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్,

## నిండా ముంచిన మొంథా

**-ఈదురు గాలులతో భారీ వర్షాలు**
**-నేలకొరిగిన పంటలు..భారీ నష్టం**



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–మొంథా తుఫాను పినపాక నియోజకవర్గ పరిధిలోని పినపాక, మణుగూరు మండలాలపై తీవ్ర ప్రభావం పడింది.తుఫాను ఒక్కసారిగా తన దిశను మార్చుకుని తెలంగాణా వైపు పయనించడంతో ఆ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారు.ముఖ్యంగా పినపాక మండల వ్యాప్తంగా వరి, మిర్చి,పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.ఈదురుగాలులతో పంటలు పూర్తిగా నేలకొరిగాయి.తుఫాను ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉన్నందున రైతులు ఆందోళన చెందుతున్నారు.

## ఇరవెండిలో ఉచిత వైద్య శిబిరం విజయ వంతం



బూర్గంపాడు,సూర్య (మేజర్న్యూస్ )–బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సన్ ఇన్సి స్టిట్యూట్ ఆధ్వర్యంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సౌజన్యంతో బూర్గంపాడు మండలం ఇరవెండిలో బుధవారం నిర్వహించిన శిబిరం విజయవంతం అయింది. ఈ శిబి రాన్ని తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ప్రారంభించారు.ఈ శిబిరంలో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. నిపుణులైన వైద్య బృందం ఆధ్వర్యంలో అత్యాధునిక పరికరాలతో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు.మొత్తం 360 మందికి పరీక్షలు పూర్తి చేశారు.క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ సభ్యుడు వల్లూరిపల్లి వంశీకృష్ణ, ఇరవెండి మాజీ సర్పంచి. కొర్సా లక్ష్మి, డా. రవిశంకర్, డా. శ్రావణ్ కుమార్, డా. ప్రభాకర్, డా. రేణుక, డా. ప్రవళిక, మేనేజర్లు లక్ష్మణ్, బిందు, స్థానిక పెద్దలు ఏం ప్రకాష్, ఎన్ .నాగిరెడ్డి, టి.రవి తదితరులు పాల్గొ న్నారు.

## నాలుగో వార్డ్ పరిధిలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలి....!

**-గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం**

భద్రాచలం ఆర్‌సి,సూర్య (మేజర్న్యూస్)–నాలుగో వార్డ్ పరిధిలోని మేదర్ బజార్ గొల్ల బజార్ డాక్టర్ చంద్రప్రసాద్ వీధి తదితర ప్రాంతాలలో రోడ్డులను మరమ్మతులు చేపట్టాలని ఆ వార్డ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్‌కి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ రోడ్లను తోవ్వేరని ఆ తర్వాత వాటిని మరమ్మతులు చేయటం మరిచారని అన్నారు. నాలుగో వార్డు పరిధిలోని మూడు వీధిలలో రోడ్లు పూర్తిగా ఇవ్వడంతో ద్విచక్ర వాహనాలు సైతం తిరిగే అవకాశం లేకుండా పోతుందని ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు గ్రామపంచాయతీ నిధుల నుండి వెంటనే రోడ్లను మరమ్మత్తు చేపట్టాలని లేని ఎడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం శాఖ కార్యదర్శి ఎస్‌డి ఫిరోజ్, అభివృద్ధి కమిటీ సభ్యులు గంగాధర్ రావు, పివి సత్యనారాయణ, మల్లేశ్వరరావు, వరబాబు, బిర్రు సుధాకర్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు షెల్టర్స్ ఏర్పాటు చేయాలి



**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)–** ఏరియా ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు రక్షణతో కూడిన షెల్టర్స్ ఏర్పాటు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలనీ కోరుతూ ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఏరియా ఇన్ ఛార్జ్ ఎస్ ఓ టు జిఎం డివి రామారావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ మణుగూరు ఏరియా యస్ అండ్ పిసీకి అనుబంధంగా చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులకు సంబంధించి అటవీ ప్రాంతాలలో కొన్ని చోట్ల రక్షణతో కూడిన షెల్టర్స్ లేని కారణంగా ప్రమాద సంఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మంగళవారం సెకండ్ షిఫ్ట్‌లో ఓసి–2 అటవీ ప్రాంతంలో రక్షణగా డ్యూటీలో ఉన్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ డి శ్రీను పాముకాటుకు గురికావటం జరిగిందనీ అదృష్టవశాత్తు సమయానికి ఫోన్ సిగ్నల్ ఉండటం, స్పెషల్ టీం కూడా దగ్గరలో వాహనంతో సహా అందుబాటులో ఉండటం సమాచారం అందుకున్న స్పెషల్ టీం సభ్యులు సమయానికి ఆ ప్రాంతానికి చేరుకుని శ్రీనివాస్ ను ఏరియా హాస్పిటల్ తరలించడం ప్రాథమిక చికిత్స అనంతరం కొత్తగూడెం మెయిన్ ఆసుపత్రికి రిఫర్ చేయటం ఇలా మెరుగైన వైద్యం అందడంతో తను కోలుకుంటున్నాడనీ దీంతో అతని కుటుంబ సభ్యులు, సహెూద్యోగులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు అందరూ ఊపిరి పీల్చుకున్నారన్నారు. కానీ నేషనల్ జియోగ్రఫీలో తప్ప ఇలా ప్రత్యక్షంగా ఎన్నడూ చూడని ప్రత్యేక విష సర్పాలను మణుగూరు ప్రాంతంలో కూడా చూడటం ఆశ్చర్యకరమన్నారు .ఇలా విష సర్పాలు అటవీ మృగాలు, వర్షాలు, ఎండలు,ప్రమాదాలకు అవకాశం ఉన్న సెక్యూరిటీ పోస్ట్ లను గుర్తించి రక్షణతో కూడిన షెల్టర్స్ ఏర్పాటు చేయాలి లైటింగ్ ఏర్పాటు చేసే విధంగా, పిచ్చి మొక్కలు తొలగించే విధంగా చూడాలని మణుగూరు ఏరియా యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరారు. ఆంగోత్ మంగీలాల్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



మణుగూరు ఆర్‌సి,పినపాక,సూర్య (మేజర్‌న్యూస్)–పినపాక మండల కేంద్రంలోని జివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో సీతంపేట గ్రామపంచాయతీ, బోటిగూడెం గ్రామపంచాయతీలోని బీఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు వంద కుటుంబాలు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలో రైతులకు ఋణ మాఫీ, వరి పండించిన రైతులకు రూ.500 బోనస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, యువతకు 55 వేల ఉద్యోగాలు భర్తీ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం రూ 5లక్షల నుండి రూ 10 లక్షలకు పెంపు, మహిళా సంఘాలకు రుణాలు, గ్యాస్ సబ్సిడీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల మంజూరు లాంటి మహెూత్తరమైన పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గ వ్యాప్తిగా బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దాట్ల రాజేష్, బోడ రమేష్, తోలెం కళ్యాణి, కొర్స కృష్ణంరాజు, బండారు సాంబశివరావు, ఆరె నవీన్, కొండేరు సంపత్, కోడెం రామ్ మోహన్, సింహాద్రి మనోజ్, కృష్ణమూర్తి, అచ్చ నవీన్, సతీష్ రెడ్డి, పాడి హేమంత్ రెడ్డి, మద్దెల సమ్మయ్య, స్వప్న, చీకటి సత్యనారాయణ, కే బుచ్చిబాబు, బతకయ్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్యాడి డ్రై మిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



మణుగూరు ఆర్‌సి / పినపాక,సూర్య(మేజర్ న్యూస్)– పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం గ్రామంలో బూర్గంపాడు మార్కెట్ యార్డ్ ద్వారా మంజూరు అయిన ప్యాడి డ్రై మిషన్ ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్యాడి డ్రై మిషన్ రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అకాల వర్షాలతో వరి రైతులు ధాన్యం నానిపోయే, ధాన్యాన్ని ఆరపెట్టుకోవడానికి చోటు లేక ఇబ్బంది పడుతున్నారు. రైతులందరూ పంటలను ఒకేసారి కోయడం వల్ల పాతపద్ధతులో నేలపై లేదా రోడ్డుపై ధాన్యాన్ని ఆరపెట్టడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. అకాల వర్షం వాళ్ల రోడ్డుపై లేదా నేలపై ఆరపెట్టిన ధాన్యం తడిచి నాణ్యత కోల్పోతుందని, నేలపై ఆరపెట్టిన ధాన్యం కూడా భారీ వర్షాల వల్ల తడిచిపోయే అవకాశం ఉందన్నారు. అనుకూలమైన వాతావరణం లేని పరిస్థితులో కూడా ధాన్యాన్ని కొన్ని గంటలలోనే నాణ్యతతో ఆరపెట్టుకోవడానికి ట్రాక్టరతో నడిపే ప్యాడి డ్రైయర్ అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్యాడి డ్రైయర్ తో రైతులు ఎలాంటి పరిస్థితులో ఆయన ధాన్యం నాణ్యతగా ఆరపెట్టుకోవచ్చని తెలిపారు. ధాన్యాన్ని కంబైన్ హార్వెస్టర్ ద్వారా కోసిన తర్వాత తేమ తగ్గే వరకు ఆరపెట్టకపోవటం వల్ల 10 శాతం వరకు నష్టం వచ్చే అవకాశం ఉంది. ఎక్కువ తేమ ఉన్న ధాన్యాన్ని బస్తాల్లో ఉంచడం వల్ల ధాన్యం ఉష్ణోగ్రతకి రంగు మారి, ముక్క పురుగులు పట్టే అవకాశం ఉందన్నారు. అలాగే ఆ ధాన్యం ఉంచడం వల్ల బూజు పట్టి, ఫంగల్ ఇన్ఫెక్షన్, వాసన వస్తుందని, ఈ ప్యాడి డ్రైయర్ ధాన్యాన్ని నాణ్యత, మొలక శాతం తగ్గకుండా 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో ధాన్యాన్ని ఆరపెడుతుందన్నారు. నేలపై ఉంచి విద్యుత్, డీజిల్ జనరేటర్ ద్వారా 12 టన్నుల వారికి ధాన్యాన్ని ఆరపెట్టుకోవచ్చునని తెలిపారు. ట్రాక్టరతో పొలం దగ్గర ప్యాడి డ్రైయర్ తీసుకొని వెళ్లి అక్కడే బ్యాచ్ పద్దతిలో ఆరపెట్టుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ , సంపత్ , కేశవ్ అర్జున్ , మద్దెల సమ్మయ్య కొమరం రాములు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– పినపాక మండల కేంద్రంలో గల రైతు వేదికలో రూ 23 లక్షల 2 వేల 668 ల విలువగల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు అందజేసారు. బ్యాంకు ద్వారా చెక్కులను మార్చుకోవాలని, డబ్బును సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గొంది గోపాల కృష్ణ, ఎంపీడీఓ పోటు సంకీర్త్, ఎంపీఓ కే వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్ర స్వామి, హౌసింగ్ ఏ.ఈ జి వినీత, విద్యుత్ ఏ.ఈ, జీ వేణుగోపాల్, మండల అధ్యక్షుడు గొడిశాల రామనాధం, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస రెడ్డి, దాట్ల రాజేష్, బోడ రమేష్, తోలెం కళ్యాణి, కొర్స కృష్ణంరాజు,బండారు సాంబశివరావు, ఆరె నవీన్, కొండేరు సంపత్, కోడెం రామ్ మోహన్, సింహాద్రి మనోజ్, కృష్ణమూర్తి, అచ్చ నవీన్, సతీష్ రెడ్డి, పాడి హేమంత్ రెడ్డి, మద్దెల సమ్మయ్య, స్వప్న, చీకటి సత్యనారాయణ, కే బుచ్చిబాబు, బతకయ్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు అందించాలి

## –ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు ఆర్‌సి /పినపాక,సూర్య (మేజర్‌న్యూస్) – కస్తూర్బా విద్యాలయంలో చదువుతున్న బాలికలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. బుధవారం పినపాక మండలం ఎల్చి రెడ్డి పల్లి గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మితంగా తనిఖీ చేసారు. విద్యార్థులకు అమలు చేస్తున్న భోజన మెనూ గురించి ఆరా తీశారు. హాస్టల్ పరిసర ప్రాంతాలు, సౌకర్యాల గురించి స్వయంగా విద్యార్థులతో మాట్లాడి ఆరాతీశారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, కావాల్సిన ఇతర మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు కల్పించే వసతి సౌకర్యాలను హాస్టల్ సిబ్బంది తెలిపారు. విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాస్మెటిక్ చార్జెస్ పెంచడం జరిగింది అని తెలుపుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఉన్నతమైన విద్య, పౌష్టిక ఆహారం, వసతులు విషయంలో రాజీ పడకుండా నిధులను మంజూరు చేస్తుందని విద్యార్థులందరూ శ్రద్ధగా చదువుకొని ఉన్నతమైన స్థానాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం, గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మనోజ్ సంపత్, కేశవ్ అర్జున్, మద్దెల సమ్మయ్య, కొమరం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆటల పోటీలు జరిగే ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మణుగూరు ఆర్ సి /పినపాక,సూర్య (మేజర్ న్యూస్)– పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వచ్చే నెల 8,9,10 తేదీలలో నేషనల్ ,స్టేట్ మీట్ ఆటల పోటీలు జరిగే క్రీడా మైదానాన్ని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆటల పోటీలు జరుగు ప్రాంగణాన్ని పరిశీలించి వారికి వసతులను ఏర్పాటు చేస్తున్నటువంటి పనులను పరిశీలించి రాష్ట్ర స్థాయి పోటీలు పినపాక నియోజకవర్గంలోని బయ్యారంలో ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు. క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం , గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , గంగిరెడ్డి వెంకటరెడ్డి , మద్దెల సమ్మయ్య ,మనోజ్, సంపత్, కేశవ్, అర్జున్, కొమరం రాములు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అక్రమంగా పట్టు పట్టిన ఇసుక ట్రాక్టర్లకు జరిమానా

**-అటవీశాఖ వైల్డ్ లైఫ్ లో ఇసుక తోలకాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**-రేంజర్ కిరణ్ కుమార్**



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)**-అభివృద్ధి మాటున ఇష్ట రాజ్యాంగ మండలంలో రాయపాడు ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుక తోలకాలు నడిపిన 8 ట్రాక్టర్లను గత 7వ తేదీన ఫారెస్ట్ అధికారులు సీజ్ చేయగా, ఆ ప్రతి ట్రాక్టర్ పై రూ 44వేల 145 చొప్పున మొత్తం టాక్టర్లకు మూడు రూ 3లక్షల 53 వేల160 కాంపౌండింగ్ జరిమానా విధించి చట్ట ప్రకారం ఫైన్ కట్టిన తర్వాతనే పట్టు పట్టిన వాహనాలను వదిలిపెట్టామని ఆళ్లపల్లి రేంజర్ కిరణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆళ్లపల్లి ఫారెస్ట్ రేంజ్ సెక్షన్ పరిధిలోని అనుమతులు లేకుండా ఇసుక, అటవీ ఉత్పత్తులను తవ్వి తరలించడం అటవీ శాఖ ప్రకారం కఠినంగా నిషేధించబడిందని హెచ్చరించారు. కిన్నెరసాని వన్యప్రాణి అభయారణ్యంలో పర్యావరణ సమతౌల్యాన్ని కాపాడేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు ఎవరు కూడా అక్రమ ఇసుక తోలకం రవాణలో పాల్గొనవద్దని హెచ్చరించారు. ఉల్లంఘన చేసిన వారి వాహనాలు స్వాధీనం పరిచి జరిమానాలు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ఏజెన్సీ ఏరియా షెడ్యూల్లో అక్రమంగా దిద్దుబాటు చేసి మరొక రోజు కూపన్లు పట్టుకొని ఇసుక తోలకాలు నడిపిన ట్రాక్టర్లకు చట్ట ప్రకారం ఫారెస్ట్ అధికారులు జరిమానా విధించి అట్టి ట్రాక్టర్లకు ఫైన్ కట్టించుకున్నందుకు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి హర్షం వ్యక్తం చేశారు.

## బీడీ కాలని నుండి వెల్ఫేర్ కాలేజీ వరకు లింకు రోడ్డు నిర్మించాలి



ఇల్లందు ఆర్‌సి, సూర్య ( మేజర్ న్యూస్)-ఇల్లందు మండలం సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బీడీ కాలనీ నుంచి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజి రోడ్డు వరకు గల లింకు రోడ్డు, కల్వర్టు నిర్మించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. వీటిని నిర్మించడం ద్వారా బీడీ కాలనీ వాసులు ఆర్ అండ్ బీ రోడ్డు ఎక్కకుండా నేరుగా ఎస్బిఐ బ్యాంక్ వరకు వెళ్ళవచ్చు నని పాఠశాలలకు వెళ్లే పిల్లలు మెయిన్ రోడ్డు పై నుండి కాకుండా ఈ రోడ్డులో వెళ్ళవచ్చునని కావున ఈ కల్వర్టు, సీసీ రోడ్డు నిర్మించాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. గత నెల కురిసిన భారీ వర్షాలవల్ల ఇక్కడి ఇళ్లలోకి నీళ్ళు వచ్చాయి అని బస్తీ వాసులు సర్వే చేసే సిపిఎం ప్రతినిధి బృందానికి మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూ కొద్ది వ్యయం తో ఇక్కడి ప్రజలకు రోడ్డు సౌకర్యం ఏర్పడుతుంది తద్వారా అర కిలోమీటర్ దూరం కలిసి వస్తుందని, అంతే కాక మెయిన్ రోడ్డు పై కి వెళ్లకుండా తమ గమ్యానికి చేరుకునే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మాదారపు వెంకటేశ్వర్లు, ఎండీ అబ్బాస్, కోడెం బోస్ వజ్జ సురేష్,చుట్టాకుల శ్రీనివాస్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## తుఫాన్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో అప్రమత్తం

**-పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు**

అశ్వరావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-మెంథా తుఫాను నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు డిడిఆర్ఎఫ్ (డిసాస్టర్ రిస్క్ రెడక్షన్ ఫోర్స్) సిబ్బంది అశ్వరావుపేట లో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా అశ్వరావుపేట పరిసరాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు పొంగే, జలాధారాలు తీవ్రంగా పెరుగుతున్న ప్రాంతాలను డిడిఆర్ఎఫ్ సిబ్బంది అశ్వరావుపేట సిఐ పి నాగరాజు ఎస్సై టి యయాతి రాజు పర్యవేక్షణలో పరిశీలిస్తున్నారు. తుఫాను కారణంగా ప్రజల జీవనానికి, వారి ఆస్తులకు హాని రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నియంత్రణ చర్యలు చేపడుతున్నారు. స్థానిక అధికారులు, డిడిఆర్ఎఫ్ మరియు పోలీస్ సిబ్బంది క్రమంగా కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అశ్వరావుపేట పోలీసులు ప్రజలకు ప్రత్యేకంగా సూచనలిచ్చారు.



## దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**-హాజరైన ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కొత్తగూడెం ఏరియాలోని రామవరం సివిల్ , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్స్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో సివిల్ ఏజీఎం రామకృష్ణ, ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, సివిల్ ఇంజనీర్ రాజారాం, వర్క్ షాప్ ఇంజనీర్ ఏ.ఉపేందర్ బాబు, కొత్తగూడెం ఏరియాలోని మైన్స్, ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్స్ హెచ్.ఓ.డి.లు అధికారులు, ఐఎన్టియుసి,యూనియన్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రెటరీ బుటిక రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ సకినాల సమ్మయ్య ఎం. కొమురయ్య, సిహెచ్ కుమార్, ఫిట్ కార్యదర్శి ఐఎన్టియుసి మల్లికార్జున్, భాను కమల్, సూపర్వైసర్స్ షబ్బీర్, రామాచారి నాయకులు,పవన్ కుమార్, రామ్ శంకర్,రహీం పాషా, చిట్టీ బాబు, ఏడుకొండలు, ప్రదీప్, జగదీష్ లెనిన్ బాబు, కుమార స్వామి, కొమరయ్య, బొమ్మ కంటి శ్రీను ముత్తయ్య దసరత్ పాసి, బి.ఎం.ఎస్, నాయకులు,ఫిట్ కార్యదర్శిలు, సెంట్రల్ కమిటీ మెంబర్స్ బ్రాంచ్ కమిటీ మెంబర్స్ ఆల్ కమిటీ మెంబర్స్, డిఎల్ఆర్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

## నేడు కోలాగారం కాటారుసుం వేలంపాట

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలోని టేకులపల్లి గ్రామపంచాయతీలో నేడు ఉదయం 10గంటలకు కోలాగారం కాటారుసుం వేలంపాట ఏర్పాటు చేయనున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి తెలిపారు. వేలం పాటదారులు, టేకులపల్లి పంచాయతీ ప్రజలు పాల్గొనవచ్చని ఆమె తెలిపారు.

## తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**-మున్సిపల్ కమిషనర్**



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- మెంథా తుపాన్ ప్రభావం ఉన్న నేపద్యంలో మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు పలు సూచనలు, సలహాలు చేసారు. అవసరమైతే తప్ప ప్రజలెవరూ రోడ్డు పైకి రాకూడదని, ముఖ్యంగా కరెంట్ స్తంభాలను తాకకుండా దూరంగా ఉండాలని సూచించారు. శిథిల వ్యవస్థల్లో ఉన్న ఇండ్లను ప్రజలు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి చేరుకోవాలని, డ్రైనేజీ పొంగుతున్న కారణంగా పిల్లలను బయటకు రాకుండా చూసుకోవాలన్నారు. ద

## సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలకు భారీగా తరలి రండి

**-జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు.**

**-ఇంటింటికి ప్రచారం**

అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)- డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు. మొండికుంట గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైకపార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీ వులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మం నగరంలో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ 5 లక్షల మందితో నిర్వహించబోతున్నట్లు ఈ ఉత్సవాలకు రాష్ట్ర నాయకులతో పాటు, జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించున్నట్లు తెలిపారు. ఈ ముగింపు బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలం సహాయ కార్యదర్శులు కొల్లు ఆశకుమారి, కొల్లు శేఖర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, గుజ్జుల నరసింహారావు, కొమరం సన్నాసి, చిలకపల్లి శ్రీను, దేరంగుల వెంకటేశ్వర్లు, రామగిరి సారయ్య,తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలకు పొంగుతున్న వంతెనలు

- పరిశీలించిన ఎంపీడీఓ అజయ్
- వరద ప్రవాహం ఉన్న సమయంలో రాకపోకలు సాగించవద్దు
- ఎస్సై రవి





జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు వాగులు, వంతెనలు పొంగి ప్రవహిస్తున్నాయి. వరదతో పొంగి పొరలుతున్న జూలూరుపాడు పాపకొల్లు గ్రామాల మధ్య తుమ్మలవాగు,పడమటి నర్సాపురం బెతాళ్లపాడు గ్రామాల మధ్య వంతెనలను జూలూరుపాడు ఎంపీడీఓ పురేటి అజయ్ క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. గ్రామాలకు వెళ్లే రహదారి వంతెనలపై నుంచి వరద నీరు ప్రవహించడంతో ఎలాంటి ప్రమాదం సంభవించకుండా ముందస్తు చర్యలకు చేపట్టారు. వరద ప్రవాహం ఉన్న పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించకుండా రహదారులను ముయించారు. బేతాళపాడు పెద్ద వాగు, అనంతారం కాకర్ల మధ్య వంతెన, గుల్లరేవు వద్ద పెద్దవాగు, మాచినపేట, దుబ్బతండా గ్రామాల మధ్య ఎర్రవాగు, సూరారం పలు గ్రామాల రహదారులకు అడ్డుగాపంచాయతీ ట్రాక్టర్ లను ఉంచారు. పలు గ్రామాలకు దారి మళ్లించారు. మండల రెవెన్యూ అధికారులు, ఎస్సై బాధావత్ రవి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నారు. అధికారులు మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని, లో లెవెల్ వంతెనల పైనుంచి వరద నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు రాకపోకలకు కొంతవరకు అంతరాయం ఏర్పడిందని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురుస్తుండడం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వంతెనలపై వరదలు సంభవించే సమయంలో వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. వరద ప్రవాహాన్ని అంచనా వేయక కొట్టుకుపోయి నష్టం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. అత్యవసర సమయంలో 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. వరద ప్రభావిత ప్రదేశాలను ఎంపీడీవో కార్యాలయ సూపర్నండెట్ తాళ్లూరి రవి, ఎంపీఓ తులసీరాం,పంచాయతీ కార్యదర్శులు ఖాదర్ మియ్య, హారిక, పోలీస్ సిబ్బంది పరిశీలించారు.

# లొంగిపోయిన మావోలకు రివార్డు చెక్కులు అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు

**లొంగిపోయిన మావోలకు రివార్డు చెక్కులు అందజేసిన ఎస్పీ రోహిత్ రాజు**



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)– నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ముగ్గురు సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రూ.9లక్షల 50వేల చెక్కుల ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. రివార్డు పొందిన వారిలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లా కాంకేర్ దేవగావ్ గ్రామానికి చెందిన రామ్ సింగ్ కొడే అలియాస్ నరోటి మనీష్ అలియాస్ లోకేష్ అలియాస్ ఆకాష్‌కు రూ.5 లక్షలు బీజాపూర్ జిల్లా, రాంపూర్ గ్రామానికి చెందిన ముచ్చికి సోందాల్ అలియాస్ నరేష్ కు రూ.3.75 లక్షలు, సుక్మా జిల్లా చింతగుప్ప పీఎస్ దులెడ్ గ్రామానికి చెందిన సోడి భీమేకు రూ. 75 వేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు పార్టీలో పనిచేసి లొంగిపోయిన వారికి ప్రభుత్వం మంజూరు చేసిన రివార్డు నగదును వారి పునరావాసం కోసం అందజేస్తున్నామని,మావోయిస్టు పార్టీ నాయకులు కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయకులైన ఆదివాసీలను మోసం చేసి చట్టవ్యతిరేక కార్యకలాపాలలో నెడుతున్నారని అన్నారు. లొంగిపోయిన వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో ఇంకా ఉన్న నాయకులు, సభ్యులు ఆయుధాలను వదిలి ప్రజాస్వామ్య మార్గంలోకి వచ్చి సాధారణ జీవితం గడపాలని పిలుపునిచ్చారు. లొంగిపోవాలనుకునే వారు తమ బంధుమిత్రుల ద్వారా గానీ, స్థానిక పోలీసుల ద్వారా గానీ లేదా స్వయంగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి లొంగిపోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) నరేందర్, ఆర్ఐ (ఆపరేషన్స్) రవి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాల నేపథ్యంలో వ్యక్తి ఆత్మహత్య

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)– కుటుంబ కలహాల నేపథ్యంలో మద్యానికి బానిసై ముత్యాలమ్మనగర్ లో శ్రీనివాసరావు(40)అనే వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల వివరాల ప్రకారాం మృతుడు మద్యానికి బానిసై తరచూ భార్య దుర్గాదేవిని వేధిస్తుండటంతో ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయిందని మద్యానికి మరింత బానిసైన శ్రీనివాస్ ఇద్దరు పిల్లలను హాస్టల్లో చేర్పించాడు. క్షణికావేశంలో ఈ నెల 28న తలుపులు గడియ పెట్టుకుని ఇంట్లోని ఫ్యాన్ పైప్ కి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. కాగా ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకుని సంఘటనా స్థలాన్ని పరిశీలించగా, ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడన్నారు. భార్య దుర్గాదేవి ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రావణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఖాసీంకు అండగా మిత్రులు..

**-సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలి ఆర్థిక సాయం**

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని అంజనాపురం గ్రామానికి చెందిన ఎస్.కె ఖాసీంకి అనారోగ్య కారణంతో ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబానికి వైద్య ఖర్చులు భారమై బుధవారం భద్రాచలం ప్రభుత్వ ఆసు పత్రిలో అడ్మిట్ చేశారు. ఈ విషయం తెలుసు కున్న అంజనాపురం గ్రామానికి చెందిన ఖాసిం మిత్రులు రూ.12వేలు, సహృదయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సునీత రూ 6500 మొత్తం 18500లను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితునికి అందజేసి ఖాసిం ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు తుల్లుబెళ్ళ సునీత, తేజవత్ గాంధీ, బాణావత్ అశోక్ కుమార్, భూక్యా ఆనందరావు, భూక్యా హేం లాల్, బాణావత్ పంతులు, బోడా అశోక్, బోడా దిలీప్, తేజవాత్ భాస్కరరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన జెన్ కో రాష్ట్రస్థాయి మహిళా టెన్నిస్ పోటీలు.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాలోంచ లోని కేటీపీస్ 7 స్టేజ్ టీజీ జెన్ కో ఇంటర్ ప్రాజెక్ట్ విమెన్ గేమ్స్ అండ్ మేన్స్ లాన్ టెన్నిస్ టోర్నమెంట్ 25–26 అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. రాష్ట్రం నలుమూలల జెన్ కో స్టేషన్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. ఈనెల 29, 30, 31 మూడు రోజులు జరగనున్నాయి ఈ కార్యక్రమంలో కేటీపీస్ 7 స్టేజి సిఈ కే శ్రీనివాస బాబు, కేటీపీస్ 5,6 స్టేజెస్ సిఈ ఎం .ప్రభాకరరావు, ఎస్ఈ ,సివిల్ యుగపతి, స్పోర్ట్స్ ఆఫీసర్ లోహిత్ ఆనంద్, ఎస్ఈ, సిహెచ్‌పి రాజ్ కుమార్, ఎస్ఈ, ఏడిఎం జి.శ్రీనివాస్, డివై.సిసిఏ నాగరాజు, 7స్టేజి స్పోర్ట్స్ సెక్రటరీ మహేష్, 5,6 స్టేజెస్ స్పోర్ట్స్ సెక్రటరీ వీరాస్వామి, బిటిపిఎస్ స్పోర్ట్స్ సెక్రటరీ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసిత గ్రామాలపై వివక్షతను వీడాలి

**-అభివృద్ధిపై దృష్టి సారించాలి.**

**-ఆర్. మధుసూదన్ రెడ్డి.**



మణుగూరుఆర్‌సి,సూర్య(మేజర్ న్యూస్)– బిటిపిఎస్ నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడి, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి. డిమాండ్ చేశారు. బిటిపిఎస్, సిఎస్ ఆర్ నిధుల కింద ఇప్పటి వరకు రూ 21 కోట్ల 35 లక్షల 49వేలు విడుదల చేస్తే, నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి కేటాయించింది శూన్యం అని ఆరోపించారు. ఈ నిధులను హరితహారం స్కీం కింద సిద్దిపేట జిల్లా, సిద్దిపేట టౌన్ కు కోటి రూపాయలు, ఎల్ఈ డి లైట్స్ పేరుతో డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలకు ఎల్ఈడి అండ్ ఎల్ఈడి బేస్డ్ సోలార్ స్ట్రీట్ లైట్స్ పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, రామప్ప గుడి వద్ద బొటానికల్ గార్డెన్ అభివృద్ధికి ఉపయోగించారన్నారు. సోలార్ మెకానిజం పేరుతో వరంగల్ రూరల్ జిల్లా ఇలా అనేక ప్రాంతాల్లో ఖర్చు చేశారే తప్ప నిర్వాసిత గ్రామాలకు చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము, ప్రభుత్వ అధికారులు నిర్వాసిత గ్రామాలపై వివక్షత విడనాడి, నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. నిర్వాసిత గ్రామాల అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే మా పార్టీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే అన్ని పార్టీలను, సంఘాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.